ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -265 | పేజీలు - 8 వెల - 03/- | శుక్రవారం 09 జనవరి 2026

## జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల**

**ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వరకు ప్రక్రియ**



న్యూఢిల్లీ**జనవరి 8 రిపబ్లిక్ న్యూస్:-**
దేశవ్యాప్తంగా జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జనగణన తొలి దశగా ఇళ్ల గణన ప్రక్రియను చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమై.. సెప్టెంబర్ 30వ తేదీతో ఈ ప్రక్రియ ముగియనుంది. దేశంలోని ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం 30 రోజులపాటు ఈ ప్రక్రియను నిర్వహించనుంది. హౌస్ లిస్టింగ్‌లో భాగంగామిగతా 2లో...



# పొదుపు సంఘాలకు నేరుగా రుణసదుపాయం

**గుంటూరులో సరస్ మేళా 2026ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**నేను తెచ్చిన ఈ వ్యవస్థ నేడు దేశానికే ఆదర్శంగా నిలిచింది: సీఎం చంద్రబాబు**

**మహిళల ఆర్థిక ప్రగతి కోసం తాను తెచ్చిన డ్వాక్రా వ్యవస్థ దేశానికే ఆదర్శమన్న సీఎం**

**ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామని వెల్లడి**

**కూటమి ప్రభుత్వం సంక్షమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టీకరణ**

**పొదుపు సంఘాలకు వేల కోట్ల రూపాయల విలువైన రుణాల చెక్కుల పంపిణీ**

అమరావతి,**జనవరి 8 రిపబ్లిక్ న్యూస్:-**
మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడాలనే సదుద్దేశంతో 30 ఏళ్ల క్రితం తాను ప్రారంభించిన డ్వాక్రా (పొదుపు సంఘాల) వ్యవస్థ, నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలు సాధించిన ఆర్థిక స్వావలంబన చూస్తుంటే తనకు ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గురువారం గుంటూరులో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సరస్ మేళా 2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ మిగతా 2లో...



# ఎపి ప్రయోజనాలు బాబు తాకట్టు



- **రాయలసీమకు ద్రోహం చేస్తున్న చంద్రబాబు**
- **సీమ ఎత్తిపోతలపై దుష్ప్రచారం వెనక కుట్ర**
- **తెలంగాణకు దాసోహమన్న సీఎం చంద్రబాబు**
- **రేవంత్ రెడ్డితో బాబు రహస్య ఒప్పందం**
- **ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు**
- **మీడియా సమావేశంలో జగన్ ఘాటు విమర్శలు**

అమరావతి,**జనవరి 8 రిపబ్లిక్ న్యూస్:-**
రాయలసీమ ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. రాయలసీమకు తాము తలపెట్టిన ఎత్తిపోతల.. సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. నెల్లూరు, రాయలసీమ ప్రజలు చంద్రబాబును విలన్‌లా చూస్తున్నారని ఆరోపించారు. సీఎం సీట్లో కూర్చుని చంద్రబాబు ఏపీ ప్రయోజనాలను తాకట్టుపెట్టారని విమర్శించారు. మిగతా 2లో...

## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

**ఏకంగా 500 శాతం సుంకాల విధింపునకు రెడీ**

**బిల్లును సిద్ధం చేసిన అమెరికా**




వాషింగ్టన్,**జనవరి 8 రిపబ్లిక్ న్యూస్:-**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ గ్రాహంమిగతా 2లో...

## పరకామణి కేసులో చట్టప్రకారం ముందుకెళ్ళండి

**సుప్రీం ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవాలి**

**బాధ్యులైన అధికారుపై శాఖాపరమైన చర్యలు**

**ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశం**

అమరావతి,**జనవరి 8 రిపబ్లిక్ న్యూస్:-**
పరకామణి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని.. చట్టప్రకారం ముందుకెళ్లాలని ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశించింది.మిగతా 2లో...




## వైకాపాలా రప్పా రప్పా మన విధానం కాదు

**ప్రజల తీర్పునకు అనుగుణంగా సేవలు అందించాలి**

**సమస్యలను పరిష్కరిస్తూనే..విమర్శలను తిప్పికొట్టాలి**

**మంత్రులతో లోకేశ్ వెల్లడి**

అమరావతి,**జనవరి 8 రిపబ్లిక్ న్యూస్:-**
వైసీపీలా రప్పారప్పా విధానం తమది కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. దౌర్జన్యాలు, బెదిరించడం మన పార్టీ సంస్కృతి కాదని చెప్పారు. క్యాబినెట్ భేటీకి ముందు పలువురు మంత్రులతో ఆయన మాట్లాడారు.మిగతా 2లో...



## ఏపీలో నిలిచిపోనున్న ఆర్టీసీ అద్దె బస్సులు..

**సమ్మెకు యజమానుల పిలుపు**

**ఈ నెల 12 నుంచి బస్సులు నిలిపివేయాలని నిర్ణయం**

**అద్దె పెంచాలంటూ యజమానుల సంఘాల డిమాండ్**

ఏపీఎస్ ఆర్టీసీలో సమ్మె వాతావరణం నెలకొంది. అద్దె బస్సుల యజమానులు సమ్మె సైరన్ మోగించారు. తమకు చెల్లించే అద్దెను పెంచాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 12వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సులను నిలిపివేయనున్నట్లు హెచ్చరించారు.




## కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారు

**వాటికి అడ్డు చెప్పవద్దని ఏపీ పునర్విభజన చట్టంలో ఉంది: బండి సంజయ్**

**పోతిరెడ్డిపాడు ద్వారా 4 టీఎంసీల నీటిని ఏపీకి తరలించారన్న బండి సంజయ్**

హైదరాబాద్,**జనవరి 8 రిపబ్లిక్ న్యూస్:-**
ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో అప్పటికే నిర్మాణంలో ఉన్న నీటి ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పకూడదని ఉందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.మిగతా 2లో...



# బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేసేది

**బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేసేవారు**

**మోదీ సర్కారుపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు**

**కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో బీజేపీ 240 సీట్ల వద్ద ఆగిపోయిందని వెల్లడి**

**మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తానంటే అంగీకరించేది లేదన్న ముఖ్యమంత్రి**

హైదరాబాద్,**జనవరి 8 రిపబ్లిక్ న్యూస్:-**
2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు గెలుచుకుని ఉంటే రాజ్యాంగాన్నే మార్చివేసేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెజారిటీ ఉందన్న కారణంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తే అంగీకరించేది లేదని ఆయన స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మార్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మిగతా 2లో...



## మంత్రుల తీరుపై మరోమారు అసహనం

**జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ**

**లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలో పోటీ**

**పర్యాటక రంగం గేమ్ చేంజర్ కానుంది**

**కేబినేట్ సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి**

**మంత్రుల తీరుపై మరోమారు అసహనం**



అమరావతి,**జనవరి 8 రిపబ్లిక్ న్యూస్:-**
జల రవాణా పెంచుకునే దిశగా కార్యాచరణ రూపొందించాలని సిఎం చంద్రబాబు తెలిపారు. లాజిస్టిక్స్ వినియోగంలో ప్రపంచ స్థాయిలో పోటీ పడాలన్నారు. జల రవాణా మెరుగుపర్చుకుంటే అభివృద్ధి పథంలో ముందుంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. రెండున్నర గంటలపాటు జరిగిన సమావేశంలో కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించింది.మిగతా 2లో...

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేసేది

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధి హామీ నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. మెజారిటీ ఉందన్న అహంకారంతో చట్టసభలను వినియోగించి పేదలను అణిచివేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయం ఇదేనని ఆయన పిలుపునిచ్చారు. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని, ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని ఆయన అన్నారు.
ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం చేసిందని ఆయన మండిపడ్డారు. అందుకే గత ఎన్నికల్లో 400 సీట్లను లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ప్రజలను అప్రమత్తం చేయడంతో బీజేపీ 240 సీట్ల వద్ద ఆగిపోయిందని ఆయన పేర్కొన్నారు. దీనితో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడిందని ఆయన అన్నారు. ఓట్లను తొలగించేందుకు ఎస్ఐఆర్ తీసుకువచ్చారని, దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## కృష్ణా జలాల అంశంలో ప్రజలను కేసీఆర్ పదేపదే మోసం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

నీటి పంపకాల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్న వాగ్యుద్ధం నేపథ్యంలో ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, కృష్ణా జలాల్లో తెలంగాణకు 571 టీఎంసీలు రావాల్సి ఉండగా, కేవలం 299 టీఎంసీలకు మాత్రమే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు అంగీకారించారని ప్రశ్నించారు.కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ప్రజలను పదేపదే మోసం చేశారని ఆయన ఆరోపించారు. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలించినప్పుడు ఎవరూ స్పందించలేదని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి నదీ జలాల అంశాన్ని తెరపైకి తెచ్చాయని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ తన వాటాను పూర్తిగా వాడుకోలేదని, అవసరం ఉన్నప్పటికీ వినియోగించుకోలేదని ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర విభజన సమయంలో అప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అభ్యంతరం చెప్పవద్దని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో స్పష్టంగా ఉందని, అయితే ఆ చట్టంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన ప్రస్తావన లేదని ఆయన అన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీల నీటిని తరలించారని, దీనిని తెలంగాణ కాంగ్రెస్ గానీ, బీఆర్ఎస్ గానీ గతంలో పట్టించుకోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ చేసిన తప్పిదాలు చూస్తే తనకు ఆశ్చర్యం కలుగుతోందని ఆయన అన్నారు.

# పరకామణి కేసులో చట్టప్రకారం ముందుకెళ్ళండి

(మొదటి పేజీ తరువాయి)

అలాగే బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. టీటీడీ పరకామణి కేసు విచారణ సందర్భంగా గురువారం నాడు ఏపీ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై పరకామణి కేసును.. టీటీడీ, పోలీసులు బలహీన పరిచారని పేర్కొంది. నిందితుడు రవికుమార్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులకు ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని.. సీఐడీ, ఏసీబీ నివేదికలు పరిశీలిస్తే స్పష్టమవుతుందని తెలిపింది. నిందితుడు రవికుమార్ ఆస్తులు స్వీకరించే క్రమంలో టీటీడీ అధికారులు, బోర్డు సభ్యులు, పోలీసులు చట్ట ప్రకారం నిబంధనలను అనుసరించలేదని ఏపీ హైకోర్టు వెల్లడించింది. ఇక మాజీ ఏవీఎస్వో సతీష్ కుమార్ మృతిపై దర్యాప్తు వేగవంతం చేయాలని సీఐడీని ఆదేశించింది. కేసు తీవ్రత దృష్ట్యా చార్జ్‌షీట్ దాఖలు వరకూ దర్యాప్తును పర్యవేక్షిస్తామని స్పష్టం చేసింది. పరకామణిలో సంస్కరణలపై టీటీడీ సమర్పించిన నివేదికపై హైకోర్టు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసింది. దేవుడికి సమర్పించిన కానుకల లెక్కింపు విధానం మెరుగు పరిచేందుకు.. అత్యుత్తమ ఆలోచనలతో రావాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌కు హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది. తిరుమల శ్రీవారి పరకామణిలో చేపట్టాల్సిన సంస్కరణలపై నివేదికను ఇటీవల ఏపీ హైకోర్టుకు టీటీడీ సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన ఉత్తర్వులు జారీ చేస్తామని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. పరకామణిలో వెంటనే చేపట్టాల్సిన సంస్కరణలపై ఏపీ హైకోర్టుకు టీటీడీ సోమవారం అంటే.. జనవరి 5వ తేదీన నివేదిక అందజేసింది. ఈ నివేదికను పరిశీలించిన ఏపీ హైకోర్టు గురువారంపై విధంగా స్పందించింది

## జనగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

అన్ని రకాల ఇళ్లు, నివాసాలు, భవనాలు, నిర్మాణాల వివరాలను సేకరించనున్నారు. దేశంలో ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణన నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 2021లో ఈ జనగణన పక్రియను నిర్వహించాల్సి ఉంది. కానీ కొవిడ్ కారణంగా.. ఈ పక్రియను వాయిదా వేశారు. తాజాగా ఈ జనన గణన పక్రియను నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. అయితే ఈ పక్రియను రెండు దశల్లో నిర్వహించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. తొలి దశలో ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జరగనుంది. ఇక రెండో దశలో జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది అంటే.. 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ జనాభా లెక్కలు పూర్తిగా డిజిటల్ రూపంలో చేయనుంది. ఈ జనగణనతోపాటే కులగణనను సైతం చేపట్టాలని ఇప్పటికే కేంద్రం నిర్ణయించింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రంలో కులగణన పక్రియను చేపట్టి.. పూర్తి చేసింది. దీనిని ఆధారంగా చేసుకుని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపడుతుందంటూ మోదీ ప్రభుత్వంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ విమర్శలు సంధిస్తున్న సంగతి తెలిసిందే.

## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

(మొదటి పేజీ తరువాయి)

ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్టు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

## వైకాపాలా రప్పా రప్పా మన విధానం కాదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల తీర్పును గౌరవిస్తూ ఎంత సేవ చేశామన్నదే మన అజెండా కావాలి. అభివృద్ధి-సంక్షేమం సమన్వయంతో ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలి. వైకాపా కుట్రలను పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలి. అందరూ ఏకతాటిపైకి వచ్చి అసృత ప్రచారాలకు దీటుగా బదులివ్వాలి. ప్రజావేదికలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి మంత్రులు బాధ్యత తీసుకోవాలి. తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలి. పార్టీ బలోపేతం, క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జ్ మంత్రులు పనిచేయాలని లోకేశ్ అన్నారు. గురువారం ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ మంత్రులతో మంత్రి లోకేష్ అల్పాహార విందు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు కీలక సూచనలు చేశారు. జగన్‌లా ప్రజల్ని భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం వంటివి టీడీపీ సంస్కృతి కాదని స్పష్టం చేశారు.

## ఏపీలో నిలిచిపోనున్న ఆర్టీసీ అద్దె బస్సులు..

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు గురువారం ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు.స్త్రీశక్తి పథకం అమలు తర్వాత బస్సుల్లో రద్దీ విపరీతంగా పెరిగిందని, దీనివల్ల తమపై అదనపు భారం పడుతోందని యజమానులు చెబుతున్నారు. మరోవైపు పెరిగిన ఇంధన, నిర్వహణ ఖర్చులతో నష్టాలు వస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో అద్దె పెంచడం తప్పనిసరి అని వారు వాదిస్తున్నారు.ఈ విషయంపై ఆర్టీసీ యాజమాన్యంతో చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. యాజమాన్యం నెలకు అదనంగా రూ. 5,200 ఇచ్చేందుకు ముందుకొచ్చినా, ఈ పెంపు చాలా స్వల్పమని యజమానుల సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. తమతో చర్చించి అద్దెను మరింత పెంచాలని కోరుతూ సమ్మెకు దిగుతున్నట్లు స్పష్టం చేశాయి.

# ఏపి ప్రయోజనాలు బాబు తాకట్టు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'సొంత రాష్ట్రాన్ని తన స్వార్ధ ప్రయోజనాలకు తాకట్టుపెట్టారు. రాయలసీమ ఎత్తిపోతలపై రేవంత్ వ్యాఖ్యలే సాక్ష్యం. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చంద్రబాబు రహస్య ఒప్పందానికి అధికార ముద్ర వేశారు. రాయలసీమ లిఫ్ట్ అవసరం లేదని మంత్రులు మాట్లాడుతున్నారు. రాయలసీమ లిఫ్ట్ వెనుక గొప్ప ఉద్దేశ్యం ఉంది. రాయలసీమ ఎత్తిపోతల ఆపమని కోరినట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. రేవంత్ వ్యాఖ్యలు చూస్తే చంద్రబాబు ఏపీని అమ్మకానికి పెట్టారని చెప్పడానికి నిదర్శనం. శ్రీశైలంలో 881 అడుగులు ఉంటేనే పోతిరెడ్డిపాడుకు నీళ్లు వస్తాయి.. పోతిరెడ్డిపాడు నుంచి 101 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. ఇరవై ఏళ్లలో మూడు, నాలుగుసార్లే అన్ని నీళ్లు తెచ్చుకోగలిగాం' అని అని వైఎస్ జగన్ తెలిపారు. 800 అడుగుల్లోపే 2 టీఎంసీల నీళ్లు తీసుకునేందుకు.. తెలంగాణలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టారు. ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు జరుగుతున్నాయి.777 అడుగుల నుంచే లెఫ్ట్ పవర్‌హౌస్ ద్వారా..4 టీఎంసీల నీళ్లు తెలంగాణ ఖాళీ చేస్తున్న పరిస్థితి. మనకు నీళ్లు లేకుండా ఇబ్బందులు పడుతున్నాం. తెలంగాణలో పవర్‌హౌస్ ద్వారా ఇష్టారీతిన నీళ్లు తీసుకుంటున్నారు. తెలంగాణలో లిఫ్ట్‌లు, పవర్‌హౌస్‌తో రోజుకు 8 టీఎంసీలు తీసుకుంటున్నారు. శ్రీశైలం, సాగర్, పులిచింతల పవర్‌హౌస్‌లు తెలంగాణెళి ఆపరేట్ చేస్తోంది. ఓటుకు నోటు కేసులో ఆడియో, వీడియోలతో అడ్డంగా దొరికారు. అందుకే చంద్రబాబు నోరు మెదపలేని పరిస్థితి ఉందని జగన్ ఎద్దేవా చేశారు. మేం వచ్చే నాటికే తెలంగాణలో లిఫ్ట్‌ల పనులు జోరుగా సాగుతున్నాయి. తెలంగాణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు లేవని వైఎస్ జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు దగ్గరుండి రాయలసీమ లిఫ్ట్ ను ఖూనీ చేశారన్నారు. చంద్రబాబు, ఆయన మంత్రి కలిసి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ అక్కర్లేదని మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. స్టెబిలైజింగ్ రిజర్వాయర్లు కట్టకపోతే కుప్పానికే కాదు చిత్తూరు జిల్లాకు తాగునీళ్లు ఉండవని జగన్ తెలిపారు. విద్యుత్ ఛార్జీలు పెంచను అని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు బాదుడే బాదుడుతో ప్రజలపై మోయలేని భారం మోపుతున్నారని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు గడవక ముందే రాష్ట్రం రూ. 3 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసారని తెలిపారు. సంపద సృష్టిస్తానని చెప్పి రాష్ట్రాన్ని అప్పుల దిశగా నడిపిస్తున్న చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని కోరారు. మెడికల్ కాలేజీల కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.. కానీ లాభాలు మాత్రం ప్రైవేటు వాళ్లకే. ఇది స్కాం కాక మరేమిటని ప్రశ్నించారు. చంద్రబాబు స్కాంలకు కాదేది అనర్హమని అన్నారు. ఇసుక.. లిక్కర్.. ఆఖరికి రేషన్ బియ్యంలోనూ స్కాంలేనని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను 19 నెలల్లోనే స్కామాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని తెలిపారు. ప్రజల నుంచి దోచుకోవడానికి దొడ్డిదారులు వెతుకుతున్నారని, చార్జీలు, టోల్‌లు, సెస్‌ల పేరుతో ఇష్టమొచ్చినట్లు జనాలపై ఆర్థిక భారం మోపుతున్నారని తెలిపారు. బాదుడుతో సంపద సృష్టిస్తున్నారా అని ప్రశ్నించారు. గతంలో రాయలసీమలో ఉన్న ఏ ప్రాజెక్టునూ పూర్తిగా వాడుకోలేని పరిస్థితులు ఉండేవని, 40ఏళ్ల అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు రాయలసీమలో ఉన్న ప్రాజెక్టులకు పూర్తి స్థాయిలో నీళ్లు నింపలేకపోయారని తెలిపారు. ఎన్జీటి అభ్యంతరాల తర్వాత కేంద్రం నుంచి ఎక్స్పర్ట్ అప్రైజల్ కమిటీ మూడుసార్లు సమావేశమైతే రాష్ట్రం తరఫున చంద్రబాబు కనీసం నోరు మెదపలేదని జగన్ తెలిపారు.

## నదీగర్భంలో రాజధాని ఎలా నిర్మిస్తారు

**అమరావతిపై మరోమారు జగన్ సంచలన వ్యాఖ్యలు**

అమరావతి,జనవరి8(ఆర్ఎన్ఎ):రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెడుతున్న సమయంలో వైఎస్ జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. గురువారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలోజగన్ విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా నదీగర్భంగా రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నారని జగన్ ఆరోపించారు. దీనిని సుప్రీంకోర్టు పరిగణలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాజధాని అనే పదమే లేదని.. సీఎం ఎక్కడ కూర్చొంటే అదే రాజధాని అంటు ఆయన పునరుద్ఘాటించారు. నదీ గర్భంలో భవన నిర్మాణాలకి అనుమతులివ్వరని.. అలాంటిది రాజధాని నిర్మాణం చేపడుతున్నారంటూ సీఎం చంద్రబాబుపై పరోక్షంగా వ్యాఖ్యానించారు. రహదారులు, నీరు, విద్యుత్ సరఫరా లేని ప్రాంతంలో రాజధాని నిర్మాణం అంటూ వైఎస్ జగన్ వ్యంగ్యంగా అన్నారు. సో కాల్డ్ క్యాపిటల్ అంటూ అమరావతిని ఆయన అభివర్ణించారు. అమరావతి రాజధానిగా ఉండడం వల్ల తమకేమీ అభ్యంతరం లేదని ఇటీవల వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాజకీయ కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తాజాగా వైఎస్ జగన్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే

రాజధాని అనే పదానికి రాజ్యాంగంలో ప్రత్యేక నిర్వచనం లేదని, భారత రాజ్యాంగంలో 'రాజధాని' అనే పదం ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన స్పష్టం చేశారు. 'ప్రభుత్వం ఎక్కడి నుంచి పని చేస్తే.. అదే ఆ రాష్ట్ర రాజధాని' అని పేర్కొన్న జగన్.. శాసనసభ, మంత్రులు, అధికారులు అందరూ అక్కడి నుంచే పాలన సాగిస్తారని, పాలనా వ్యవస్థ మొత్తం అక్కడి నుంచే నడుస్తుందన్నదే రాజధాని అసలైన అర్థం అని వివరించారు.అసలు, నదీ పరివాహకంలో రాజధాని నిర్మాణం సరికాదు అన్నారు వైఎస్ జగన్.. అమరావతి ప్రాంతంలో రాజధాని నిర్మాణంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఆయన.. నదీ పరివాహక ప్రాంతంలో రాజధాని నగరం నిర్మించాలనుకోవడం సరికాదని, రివర్ బేసిన్‌లో భవనం కట్టడానికే సాధారణంగా అనుమతి ఉండదని, అలాంటి ప్రాంతంలో మొత్తం నగర నిర్మాణం చేపట్టాలనుకోవడం ప్రమాదకరమైన, అవివేకమైన నిర్ణయం అని విమర్శించారు వైఎస్ జగన్.అమరావతి భౌగోళికంగా, మౌలికంగా రాజధానికి అనువైన ప్రాంతం కాదని అన్నారు వైఎస్ జగన్.. విజయవాడ, గుంటూరు నగరాలకు దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో అమరావతి ఉందని, విద్యుత్, నీరు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు లేని ప్రాంతమని, రోడ్లు, పవర్, వాటర్ కనీస అవసరాలే లేని చోట రాజధాని నిర్మాణం ఎలా సాధ్యం..? అని ప్రశ్నించారు. ఇక, 'రివర్ బేసిన్‌లో భవనాల నిర్మాణానికే అనుమతులు ఉండవు.. అలాంటిది నగరం నిర్మిస్తామనడం సరికాదు' అంటూ జగన్ ప్రభుత్వ నిర్ణయంపై తన అభిప్రాయాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజల సౌకర్యం, భద్రత, అభివృద్ధి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని రాజధాని నిర్ణయం ఉండాలని, పాలనా కేంద్రం ఎక్కడి నుంచి సమర్థంగా పనిచేస్తుందో అదే రాజధానిగా గుర్తించబడుతుందని పేర్కొన్నారు.

---

# పొదుపు సంఘాలకు నేరుగా రుణసదుపాయం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "డ్వాక్రా సంఘాలను చూస్తే నా గుండె గర్వంతో ఉప్పొంగుతుంది. 30 ఏళ్ల క్రితం మహిళలు సమావేశాల కోసం బయటకు వస్తే ఎగతాళి చేసిన వారే, ఇప్పుడు వారి ప్రగతిని చూసి అభినందిస్తున్నారు. ఈ రోజు డ్వాక్రా సంఘాలు తిరుగులేని వ్యవస్థగా రికార్డు సృష్టించాయి. రాష్ట్రంలో కోటీ 13 లక్షల మంది డ్వాక్రా మహిళలు రూ. 26 వేల కోట్ల నిధిని, రూ. 5,200 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవడం వారి పట్టుదలకు నిదర్శనం. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 46,590 కోట్ల బ్యాంకు రుణాలు పొందారంటే వారి ఆర్థిక క్రమశిక్షణ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు" అని వివరించారు.



ఈ ప్రదర్శన మినీ ఇండియాను తలపిస్తోందని, పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. దేశ రాజధానిలో జరిగే ఇలాంటి కార్యక్రమాన్ని రాష్ట్రానికి తీసుకొచ్చిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను చంద్రబాబు అభినందించారు.
తెలుగుదేశం పార్టీకి ఆడబిడ్డలతో ఉన్నది ప్రత్యేక అనుబంధమని చంద్రబాబు గుర్తుచేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆనాడే మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, వారి ఉన్నత విద్య కోసం తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించానన్నారు. రాష్ట్రంలో 89 లక్షల మంది డ్వాక్రా, 24 లక్షల మంది మెప్మా సంఘాల సభ్యులున్నారని తెలిపారు.
తాను ఇచ్చిన ఐటీ పిలుపుతో ఎంతోమంది ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, ఇప్పుడు ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే 93 వేల మంది సూక్ష్మ, చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా మారారని, డ్వాక్రా మహిళలు విదేశాలకు వెళ్లి శిక్షణ ఇచ్చే స్థాయికి ఎదిగారని కొనియాడారు.
సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం
ముఖ్యమంత్రి అంటే పెత్తందారు కాదని, ప్రజలకు సేవ చేసే సేవకుడని చంద్రబాబు అన్నారు. తమ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పనిచేస్తోందని తెలిపారు. 'తల్లికి వందనం' కింద ఏటా రూ.10,090 కోట్లను 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తామని, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. 'దీపం' పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామన్నారు. 'సంజీవని' కార్యక్రమంతో రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తామని, పేదరికం లేని సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా, స్త్రీ నిధి పథకం కింద డ్వాక్రా సంఘాలకు రూ. 1,375 కోట్ల చెక్కును, సెర్ప్ ద్వారా మరో రూ. 2,171 కోట్ల రుణాలను సీఎం పంపిణీ చేశారు. చేనేత వస్త్రాల స్టాల్స్‌ను సందర్శించిన ఆయన, తన అర్థాంగి భువనేశ్వరి కోసం ఒక చీరను కొనుగోలు చేశారు. తన భర్త అనారోగ్యంతో బాధపడుతున్నాడని ఓ మహిళ విన్నవించుకోగా, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తక్షణమే రూ. 6 లక్షలు మంజూరు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

# మంత్రుల తీరుపై మరోమారు అసహనం

(మొదటి పేజీ తరువాయి)

క్యాబినేట్‌లో అజెండా అంశాలు ముగిశాక,రాజకీయ, తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు అన్ని తీర ప్రాంత జిల్లాలో ఒక్కో పోర్టు ఏర్పాటు కావాలి. జగన్ పాలనలో విధించిన ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ. 4,490 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు ప్రభుత్వమే భరిస్తోంది. యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.19 నుంచి రూ. 4.90కి తగ్గించాం. ఫెర్రో అల్లాయిస్ యూనిట్లు 70 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఏడాదిపాటు విద్యుత్ రాయితీలను కల్పిస్తే, తర్వాత అవే ఉత్పత్తి చేసుకుంటాయి. చీరాలలో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహించాలి. సూర్యలంకలో కొత్తగా 3 హోటళ్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. పర్యాటక రంగం ఓ గేమ్ ఛేంజర్. పర్యాటక రంగంలో అన్ని అవకా శాలను అందిపుచ్చుకోవాలి. బార్లకు, లిక్కర్ షాపులకు తేడా లేకుండా ఏఈఆర్‌టీ ఛార్జీలు సమం చేయాలని చంద్రబాబు అన్నారు. 'సముద్రంలో కలిసే జలాలు తెలుగు రాష్ట్రాలు ఉపయోగించుకుంటే మేలు కదా. నీరు ఊరికే సముద్రం పాలైతే ఎవరికీ ఉపయోగం ఉండదు. నీటి లభ్యత ఉంటే రైతులు కొత్త పంటలు వేసుకోవచ్చు. పోలవరం పూర్తయితే కృష్ణా జలాల్ని విశాఖకు తీసుకెళ్లొచ్చు. జగన్ హయాంలోనే రాయలసీమ లిఫ్ట్ ఆగిపోతే మనపై నిందలు వేస్తున్నారు. అధికారుల సమన్వయంతో ప్రతీ ప్రాజెక్టు గ్రౌండ్ అవ్వాలి. అన్ని రకాల పంటలను కొనుగోలు చేస్తున్నాం. రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలని సీఎం వివరించారు. కేబినెట్ ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రుల పనితీరు, పార్టీ వ్యవహారాల నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేబినెట్ భేటీ తర్వాత పార్టీ కార్యాలయానికి తరచూ తానే రావాల్సి వస్తోందని, అయినా ప్రజల నుంచి వచ్చే వినతులు తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. నెలకు రెండు నుంచి మూడు సార్లు నేనే పార్టీ ఆఫీస్‌కు రావాల్సి వస్తోంది. అయినా వినతులు మాత్రం తగ్గడం లేదన్న సీఎం చంద్రబాబు.. ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రులు మరింత చొరవ చూపాలని సూచించారు. పార్టీ కోసం ఐదేళ్ల పాటు కష్టపడ్డ కార్యకర్తల పేర్ల జాబితాను అందించమని పలుమార్లు కోరినా.. ఇప్పటికీ జిల్లాల నుంచి పూర్తి వివరాలు అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు.. ఎన్నిసార్లు అడిగినా.. పార్టీ కోసం ఐదు సంవత్సరాలు కష్టపడ్డ వారి పేర్లు ఇవ్వడం లేదు. ఈ నిర్లక్ష్యం సరైన పద్ధతి కాదు అంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. పార్టీ నిర్మాణం, పార్లమెంటు స్థాయి కమిటీల ఏర్పాటులోనూ మంత్రుల నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందలేదని పేర్కొన్న చంద్రబాబు.. పార్లమెంటు స్థాయిలో కమిటీలు కూడా నేనే పూర్తి చేశాను. దీన్ని బట్టి ఆయా జిల్లాల మంత్రుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. ప్రజా సమస్యలు, పార్టీ వ్యవహారాలు, కమిటీల ఏర్పాట్లలోనూ తానే ముందుండి పూర్తి చేయాల్సి రావడం చూస్తుంటే.. జిల్లా అధ్యక్షులు, జిల్లా మంత్రుల పనితీరు ఎలా ఉందో ప్రజలు, పార్టీ శ్రేణులు అంచనా వేసుకోవచ్చు అన్నారు సీఎం చంద్రబాబు.. మంత్రులు పార్టీ, ప్రజా సమస్యలపై సమానంగా దృష్టి పెట్టాలని ఆయన స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. పార్టీ శ్రేణుల వినతులు, కార్యకర్తల గుర్తింపు, ప్రజా సమస్యల పరిష్కారంలో మంత్రులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని, పార్టీ కోసం పని చేసిన వారికి న్యాయం చేయాలనే బాధ్యతను గుర్తుంచుకోవాలని సీఎం చంద్రబాబు హితవు పలికారు.

# రాష్ట్రస్థాయి సదస్సులో కేఎంసి ప్లాస్టిక్ సర్జరీ వైద్యుల ప్రతిభకు ఘన గుర్తింపు

## పేపర్ ప్రజెంటేషన్లతో ముందువరసలో నిలిచిన వైద్యులు

### - అభినందనలు తెలిపిన అడిషనల్ డిఎంఇ & కేఎంసి ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 8)** ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల ప్లాస్టిక్ సర్జరీ వైద్యుల రాష్ట్రస్థాయి సదస్సు "ఎపిఆర్ఏ స్కాన్" లో కర్నూల్ మెడికల్ కాలేజీ ప్లాస్టిక్ సర్జరీ విభాగానికి చెందిన వైద్యులు కీలక అంశాలపై పేపర్ ప్రజెంటేషన్లు చేసి విశేష గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా కేఎంసి ప్లాస్టిక్ సర్జరీ వైద్యుల ప్రతిభపై అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ & కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. సదస్సులో కేఎంసి ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ మంజుల భాయ్ చైర్‌పర్సన్‌గా వ్యవహరించడమే కాకుండా, "కాస్మెటిక్ బ్రెస్ట్ సర్జరీ" అంశంపై 145 మంది రోగులపై చేసిన పరిశోధన వివరాలతో పేపర్ ప్రజెంటేషన్ చేశారు. అలాగే



రెండో సంవత్సరం పీజీ విద్యార్థిని డాక్టర్ అఖిల, "మాండిబులర్ ఫ్రాక్చర్" "పోస్ట్ సీఏజిబిజి స్టర్నల్ డిఫెక్ట్ రీ కన్స్ట్రక్షన్ అండర్ రీజినల్ అనస్థీషియా" అంశాలపై మొత్తం 232 మంది రోగులపై చేసిన పరిశోధన ఆధారంగా పేపర్ ప్రజెంటేషన్ చేసి ప్రశంసలు అందుకున్నారు. రాష్ట్రస్థాయి సదస్సులో క్లిష్టమైన, క్రిటికల్ అంశాలపై కేఎంసి ప్లాస్టిక్ సర్జరీ వైద్యులు చేసిన ప్రజెంటేషన్లు మంచి ఫలితాలను సాధించడం గర్వకారణమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ప్రతి నెలా అధిక సంఖ్యలో రోగులకు చికిత్సలు అందిస్తూ, అనేక సంక్లిష్ట కేసుల్లోనూ విజయవంతమైన ఫలితాలు సాధించడం ద్వారా పేద ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నారని ఆమె ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ ఆనంద్ బాబు, ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ మంజుల భాయ్తో పాటు ఇతర వైద్యులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య హైస్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**రిపబ్లిక్ న్యూస్ గోదావరిఖని జనవరి 8** తెలంగాణ బిసి ప్రజా సంఘ రామగుండం ముఖ్య అతిధి, అధ్యక్షులు పోల వేణి నరేష్ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక సంజయ్ గాంధీనగర్ లో గల శ్రీ చైతన్య హై స్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్ లో ముందస్తుగా సంక్రాంతి సంబరాల వేడుకలను ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం అధ్యక్షులు పొలవేణి నరేష్ గారు




మరియు ఉపాధ్యక్షులు గర్వందుల శ్రీకాంత్ గౌడ్ కార్యదర్శి కూసం చరణ్ తేజ ముఖ్య అతిథులుగా విచ్చేసి పండగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి అంటే కేవలం పండగ మాత్రమే కాదని ప్రేమానురాగాలను, అనుబంధాలను బలపరిచే పర్వదినమని, మన భారతదేశం విభిన్న సంస్కృతులకు సాంప్రదాయాలకు పుట్టినిల్లు కాబట్టి వాటిని నేటి తరాలకు అందించటానికి పాఠశాల యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం వారి సౌజన్యంతో ముగ్గుల పోటీలను నిర్వహించి, బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాల ప్రాంగణమంతా భోగి మంటలు, రంగవల్లులు, పతంగుల ఎగురవేయడం, వివిధ నృత్య ప్రదర్శనలతో, రకరకాల కార్యక్రమాలతో మారుమ్రోగిపోయింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవి వర్మ గారు, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రావణి, ఏవో సందీప్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మున్సిపల్ ఉద్యోగులకు క్రీడా పోటీలు

## ఒత్తిడి తగ్గించడమే లక్ష్యం -శని, ఆదివారాల్లో ఇండోర్ స్టేడియంలో పోటీలు

### - ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ పి. విశ్వనాథ్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 8)** కర్నూలు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సచివాలయాల సిబ్బందికి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. గురువారం ఆయన ఇండోర్ స్టేడియం, ఎగ్జిబిషన్ గ్రౌండ్లను పరిశీలించి, ఆటలకు అవసరమైన ఏర్పాట్లు, టాయిలెట్లు, తాగునీరు, లైటింగ్ తదితర సౌకర్యాలపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రోజువారీ పనిభారం, బాధ్యతల ఒత్తిడిని తగ్గించేందుకు క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెలవు దినాలైన శని, ఆదివారాల్లో అన్ని విభాగాల మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయాల సిబ్బందికి ఇండోర్ స్టేడియంలో ప్రత్యేక క్రీడా పోటీలు జరుగుతున్నాయని



వెల్లడించారు. పురుషుల కోసం క్రికెట్, షటిల్, వాలీబాల్, క్యారమ్స్, చెస్ వంటి ఐదు రకాల పోటీలు, మహిళల కోసం టెన్నికాయిట్, త్రో బాల్, 100 మీటర్ల పరుగుపోటీ, మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, షటిల్, రంగోలి వంటి ఏడు రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 14న సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు, జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ తరహా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగుల్లో మానసిక ఉద్రిక్తత తగ్గి, శారీరక చురుకుదనం పెరుగుతోందని, విభాగాల మధ్య సమన్వయం, సహోద్యోగుల మధ్య పరస్పర అవగాహన, సహకారం బలపడుతున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. ఇది కార్యాలయ వాతావరణాన్ని సానుకూలంగా మార్చి, పని పట్ల నిబద్ధతను పెంచుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, సచివాలయ సిబ్బంది ఉప్పరి నవీన్, కావ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడు మండల స్థాయి సంక్రాంతి ముగ్గుల పోటీలలో మహిళలు పాల్గొనండి

### - బహుమతులు గెలుచుకోండి:-రాయపాటి మురళీమోహన్

**పాములపాడు జనవరి 8 రిపబ్లిక్ న్యూస్:-** మండల కేంద్రమైన పాములపాడులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాల నుంచి సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం కూడా మండల కేంద్రమైన పాములపాడులోనీ, శ్రీ చౌడేశ్వరి దేవాలయం ఆవరణంలో ఈనెల-13వ తేదీన ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోజు



మధ్యాహ్నం 3 గంటల నుండి పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు పట్టు చీరలు, చీరలు బహుమతులుగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే ప్రతి మహిళలకు "గిఫ్ట్ బహుమతులు" అందజేస్తామని తెలిపారు. కావున ఈ పోటీలలో పాల్గొనే మహిళలు తమ పేర్లను 8686672818 నెంబర్ కు ఫోన్ చేసి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు.

# రాంపురం జాతరకు పీఠాధిపతికి ఆహ్వానం



**మంత్రాలయం, జనవరి, 8,(రిపబ్లిక్ న్యూస్)** మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి స్వగ్రామం రాంపురంలో వెలిసిన శ్రీ రామలింగేశ్వరుడి మహారథోత్సవానికి రావాలని కోరుతూ శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థల కి



టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సీతారామిరెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. అంతకుముందు సీతారాం రెడ్డి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి చేరుకోగానే పిఆర్వో ఐపీ నరసింహమూర్తి ఘన స్వాగతం పలికారు. ఆయన మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అయన వెంట విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ భీమయ్య, నారాయణరెడ్డి, రామాంజినేయులు తదితరులు ఉన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో ప్రజలను మోసం చేసిన జగన్

## భారీ అవినీతి వెనుక అసలైన ద్రోహి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి -ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వరరెడ్డి ఆరోపణలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 8)** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పేరుతో రాయలసీమ ప్రజలను మభ్యపెట్టి వందల కోట్ల అవినీతికి పాల్పడ్డ అసలైన ద్రోహి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వరరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో నిజాలు వెలుగులోకి వస్తున్నందుకే వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ రోజు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, డీసీఎంఎస్ ఛైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర బొండిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్‌సింగ్‌లతో కలిసి వివరాలు వెల్లడించారు. సంగమేశ్వరం నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు చేపట్టాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే ఈ ప్రాజెక్టుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ల సీడబ్ల్యూసీ అఫెక్స్ కౌన్సిల్ వంటి కీలక అనుమతులు ఏవీ లేవని తెలిపారు. ఈ అంశంపై ఎన్‌జీటీ ఆదేశాలతోనే 2020లో పనులు నిలిచిపోయాయని గుర్తు



చేశారు. అయినప్పటికీ జగన్ ప్రభుత్వ హయాంలో నామమాత్రపు పనుల పేరుతో సుమారు రూ. 881 కోట్ల మేరకు అవినీతి జరిగిందని ఆరోపించారు. 80 శాతం పనులు పూర్తయ్యాయంటూ సాక్షి చానల్ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారం చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు వల్ల కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని స్పష్టం చేశారు. మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, హంద్రీనీవా కాలువ విస్తరణకు రూ. 3970 కోట్ల నిధులు కేటాయించి కుప్పం వరకు నీటిని అందించారని తెలిపారు. రాయలసీమ వాడినని చెప్పుకునే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేశారని బి.వి. జయనాగేశ్వరరెడ్డి వ్యాఖ్యానించారు.

# స్వచ్ఛ సంక్రాత్రి స్వచ్ఛ గ్రామ పంచాయతీ





**చిప్పగిరి,జనవరి,8,( పబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం బెల్డోన గ్రామం నందు గురువారం సర్పంచ్ కరివేముల సావిత్రి, కరివేముల గోవిందు, ఆధ్వర్యంలో స్వచ్ఛ సంక్రాత్రి స్వచ్ఛ పంచాయతీ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి సురేంద్ర పాల్గొన్నారు, దారికి అడ్డంగా ఉన్న పేడ దిబ్బలను,మట్టి దిబ్బలను రోడ్డుకు ఇరువైపుల వేసిన చెత్తను జెసిబి ద్వారా ట్రాక్టర్ ను ఉపయోగించి చెత్తను క్లీన్ చేయించారు, ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తికొండలో ఘనంగా ఎస్వీ సుబ్బారెడ్డి 95వ జన్మదిన వేడుకలు

## ఎస్వీ సుబ్బారెడ్డి సేవలను స్మరించుకున్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 8)** మాజీ మంత్రివర్యులు, ప్రజాసేవలో తనదైన ముద్ర వేసిన ఎస్వీ సుబ్బారెడ్డి 95వ జన్మదిన వేడుకలు పత్తికొండ పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ఎస్వీ కుటుంబ సభ్యులతో పాటు పత్తికొండ ఎస్వీ అభిమానులు, ఎస్సార్ అభిమానులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సంబరాలు నిర్వహించారు. సుదీర్ఘకాలంగా ప్రజాసేవకు అంకితమై, పత్తికొండ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన ఎస్వీ సుబ్బారెడ్డి సేవలను ఈ సందర్భంగా అభిమానులు స్మరించుకున్నారు. ప్రజల హృదయాల్లో చెరగని





స్థానం సంపాదించుకున్న నాయకుడిగా ఆయన చేసిన సేవలు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని వారు కొనియాడారు. ఎస్వీ సుబ్బారెడ్డి ఆరోగ్యంగా, దీర్ఘాయుష్షుతో ప్రజల ఆశీస్సులతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా విజయవంతం చేశారు

# వెనెజులా పై అమెరికా దాడిని ఖండిద్దాం

## ప్రపంచ దేశాలు వెనిజులా దేశానికి అండగా నిలవాలి -వామపక్ష నాయకులు డిమాండ్

**అనంతపురం ప్రతినిధి, జనవరి 08,(రిపబ్లిక్ న్యూస్):** వెనెజులా దేశంపై అమెరికా బాంబులేసి దాడి చేయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. గురువారం ఉదయం 10.30 గంటలకు క్లాక్ టవర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. వామపక్ష పార్టీల ఐక్యత వర్ధిల్లాలి, విడుదల చేయాలి వెనెజులా అధ్యక్షుడున్ని వెంటనే విడుదల చేయాలి అంటూ నినాదాలు చేశారు.






### హాజరైన వివిధ పార్టీల నాయకులు

కార్యక్రమంలో పట్టణ పేదల సంఘం అధ్యక్షుడు వీర నారాయణప్ప, ఫక్రుద్దీన్, కటారి రాజు, మున్నా, రాయుడు, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, ఐఎఫ్టియు కమిటీ సభ్యులు ఎర్రిస్వామి, ఉరుమల లక్ష్మ, శోభ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా అధ్యక్షుడు వేమన, రైతు కూలి సంఘం సింగనమల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### పహల్గాం దాడి వెనుక అమెరికా ఉందనడాన్ని ఖండిద్దాం



రైతు కూలీ సంఘం సహాయ కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ వెనెజులా దేశంలో ఉన్న ఆయిల్ నిక్షపాలను అమెరికా సామ్రాజవాదం తన సొంతం చేసుకోవాలనే ఈ నెల మూడున దేశ రాజధాని వెనెజులాపై అమెరికా అత్యంత వాసవికంగా దాడులు జరిపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెనెజులా దేశ అధ్యక్షుడు మధురో ఆయన భార్యను కిడ్నాప్ చేసి అక్రమంగా అమెరికాకు తీసుకెళ్లారని మండిపడ్డారు. ఆ దేశంలో ఉన్న ఆయిల్ సంరక్షణను ఇతర దేశాలకు ఎగుమతి చేసి తమ వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించుకోవడం కోసం ఈ దుర్మార్గమైన పాసవిక దాడి చేశారన్నారు. ప్రపంచ దేశాలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు. దేశంలో నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉంది అయితే గతంలో పహల్గామ్ దాడి మేమే వెనకుండి చేశామని అమెరికా సామ్రాజ్యవాదం చెప్పడం చాలా దుర్మార్గమైనటువంటి చర్యని దానికి నరేంద్ర మోడీ వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అని దానిని వ్యతిరేకించాలని వామపక్షలు డిమాండ్ చేశాయి. దుర్మార్గమైన సామ్రాజవాదానికి వ్యతిరేకంగా బలమైన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

### ఆయిల్ నిక్షపాలను కొల్లగొట్టడానికి అమెరికా దాడి



ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్య వాదం వెన్నజులా దేశం పై బాంబులేసి దాడులు చేసి విద్వసర చర్యలు చేయడమే కాక ఆ దేశ అధ్యక్షుడు మధురో, ఆయన భార్యను అరెస్టు చేయడం చాలా దుర్మార్గమైన చర్యని వామపక్ష పార్టీల నాయకులుగా వాటిని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలపై దాడులు చేయడం, విధ్వంసాలను సృష్టించడం అక్కడ ఉన్నటువంటి ఆయిల్ నిక్షపాలను కొల్లగొట్టడానికి అమెరికా దేశం విశ్వ ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. ప్రపంచ దేశాలు అమెరికా చేసిన దాడిని ఖండిస్తున్నామని, అయితే ఇప్పటిదాకా భారతదేశం మౌనం వహించింది అని ఆవేదన వ్యక్తం చేశారు. రష్యా దేశంతో భారతదేశం చమురు దిగుమతి చేసుకుంటే సుంకాలను పెంచుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరిస్తున్నటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశ ప్రధాని స్పందించకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని, రేపు అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశ మీద దాడి చేసి, దేశ ప్రధాని నరేంద్ర మోదిని ఎత్తుకెళ్తే పరిస్థితి ఏంటని, ఎన్డీఏ, కూటమి ప్రభుత్వం మీరందరూ తక్షణమే స్పందించాలన్నారు. ఒక దేశ విషయాల్లో అంతర్గత విషయాల్లో అంతర్జాతీయ వ్యతిరేకంగా దాడులు జరిపి ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యని మొదలైన వారందరినీ నిర్బంధంలోకి తీసుకోవడం వంటి దుర్మార్గమైన చర్య, వాటిని ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్యసమితి ఖండిస్తుందన్నారు. ప్రపంచ దేశాలపై ఆధిపత్యంగా అమెరికా దేశం వ్యవహరిస్తుందని, ఈరోజు వెనిజులా దేశంలో తినడానికి తిండి, తాగడానికి నీరు లేక ప్రజలు ఆర్తనాదాలు వినిపిస్తున్నాయని, అయితే విద్యుత్ సౌకర్యం లేక చీకటిలోనే బ్రతకాల్చి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తిండి లేక ప్రజలు అల్లాడుతున్నారని ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడినటువంటి అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ ప్రజలందరూ, ప్రపంచ ప్రజలందరూ తిరుగుబాటుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

### అనుకూలనమైనటువంటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం



సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ వెనజుల దేశంపై ఈ నెల మూడున దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు మధురో ఆయన భార్యను అమెరికా దేశం నిర్బంధించడాన్ని వామపక్షలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక దేశ సార్వభౌమాధికారం పై దాడి చేస్తూ అక్కడున్న ఆయిల్ కోసం పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కోసం ఈ రకమైన దాడులకు తెగబడుతుందని మండిపడ్డారు. గ్రీన్ ల్యాండ్, క్యూబా అనేక దేశాలపై దాడులు చేస్తాం మాకు అనుకూలనమైనటువంటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అని చెప్పడం వడ్డీ ఒక దుర్మార్గమైనదని, ఐక్యరాజ్యసమితి తీర్మానాలను కూడా తుంగలోకి తొక్కడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. దేశ నరేంద్ర మోడీ అమెరికా సామ్రాజవాదానికి తొత్తుగా వ్యవహరిస్తూ, వెనిజులా పై అమెరికా దాడి చేయడాన్ని ఖండించకపోగా... మోదీ సంతృప్తి పరచలేదని ట్రంప్ మాటల్లో వ్యక్తపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. యావత్తు ప్రపంచ మంతా వెనజలకు అండగా కొనసాగుతున్నాయి, ఇప్పటికైనా నరేంద్ర మోడీ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా అమెరికా ఆర్థిక విధానాలు దొల్ల పడిపోయి నష్టపోయి అనేక అసమానతలు పెరిగిపోతున్న ఈ సమయంలో ఆయిల్ కంపెనీల మీద పట్టు సాధించడం కోసం అనేక ఆయిల్ ను ఉత్పత్తి చేసే దేశాల మీద దాడి చేయడానికి సన్నద్ధమవుతోందని, ఒక దేశం మరొక దేశం పై దాడులు చేయడానికి అంతర్జాతీయ సూత్రాలు ఒప్పుకోమన్నారు.వెనుజులా దేశంలో డ్రగ్స్ అమ్ముతున్నారని, మధుర ఆయన భార్యని కిడ్నాప్ చేయడం చాలా దుర్మార్గమైందన్నారు. యావత్ భారతదేశం ఖండించాలని వెనిజులా దేశానికి దేశ ప్రజలు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

## మృతుడు ఆరోగ్యశ్రీ ఉద్యోగస్తుడు.



**ఆందోల్ జనవరి 8 ( రిపబ్లిక్ న్యూస్)**ఆందోల్ మండల్ సంగుపేట గ్రామ నివాసి రవీందర్ వయస్సు 40 సంవత్సరాలు గత కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీలో ఉద్యోగం చేస్తున్నాడు. రవీందర్ కు గత కొన్ని రోజుల క్రితం చిన్న యాక్సిడెంట్ అవ్వడంతో మనస్థాపానికి గురై బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆందోల్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు గంటల స్థలానికి చేరుకొని మృతుని యొక్క వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. గజ ఈతగాళ్ల సహాయంతో, ఎన్డీఆర్ఎఫ్ బృందం తో గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం ఒకటి గంటలకు గజఅయితగాడు మెదక్ నుంచి వచ్చి మృతి చెందిన వ్యక్తిని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం జోగిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించారు.

# రాయికల్ మండల దూప దీప నైవేద్య అర్చక అధ్యక్షునీగా వెంకటకృష్ణ





**రాయికల్ పట్టణం జనవరి 08( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్‌లోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో దూపదీప నైవేద్య అర్చక సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగరాజు మహీంద్రా చారి, ప్రధాన కార్యదర్శి అల్వలా ఆత్మరాం, సహాయ కార్యదర్శి దేశ్ ముఖ్ ఫణిందర్ శర్మ, ప్రచార కార్యదర్శి బ్రహ్మోన గారి శంకర్ శర్మ హాజరయ్యారుసమావేశంలో కాకుస్తం వెంకట కృష్ణను రాయికల్ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు నాయకులు ప్రకటించారుకార్యక్రమంలో అర్చకులు తిరునగరి శేఖర్, జక్కాపురం శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్,కోటగిరి శ్రీనివాస్,తిరుణగరి శ్రీకాంత్,సాయికుమార్, ప్రదీప్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సైబర్ నేరాలు, రహదారి భద్రతపై జిల్లా వ్యాప్తంగా పోలీసుల అవగాహన కార్యక్రమాలు

## మహిళల భద్రతకు శక్తి యాప్, హెల్మెట్ వాడకం, సైబర్ నేరాలపై విస్తృత ప్రచారం ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 8)**సైబర్ నేరాలు, రహదారి భద్రత, హెల్మెట్ వాడకం, మహిళలపై జరిగే నేరాలపై విద్యార్థుల్లో అవగాహన పెంచే దిశగా కర్నూలు జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఐజి, కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు.మహిళల భద్రత కోసం ప్రభుత్వం రూపొందించిన శక్తి యాప్, శక్తి వాట్సాప్ నంబర్ సహా, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ మోసాలు, రహదారి భద్రత అంశాలపై పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల అధికారులు ఈ కార్యక్రమాల్లో భాగస్వాములవుతున్నారు.శక్తి టీం బృందాలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినిలకు శక్తి యాప్ వినియోగం, గుడ్ టచ్ & బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, ఈవ్ టీజింగ్ నివారణపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాయి. ప్రేమ పేరుతో జరిగే మోసాలు, మహిళలపై జరిగే నేరాలు మరియు సంబంధిత చట్టాలపై కూడా స్పష్టతనిచ్చారు.అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం డయల్ 112, 100, 1098, 1930 నంబర్లతో పాటు, మహిళలు నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు శక్తి వాట్సాప్ నంబర్ 7993485111 ను ప్రతి మహిళ, బాలిక తమ ఫోన్‌లో సేవ్ చేసుకోవాలని సూచించారు.ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగం గురించి సమాచారం తెలిసినట్లయితే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు తెలియజేయాలని జిల్లా ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# విశ్రాంతం ఉద్యోగి దుప్పట్లు పంపిణీ

### పేదలకు దుప్పట్లు వితరణ చేసిన రోటరీ క్లబ్

### దీర్ఘకాలిక రోగికి ఆర్థిక సాయం అందజేత





**అనంతపురం ప్రతినిధి, జనవరి 08, (రిపబ్లిక్ న్యూస్):** చలి తీవ్రతతో ఎన్నో ఇబ్బందులు పడుతున్న గ్రామంలోని పేదలకు రోటరీ సెంట్రల్ సభ్యులు దుప్పట్లు వితరణ చేశారు. ఆత్మకూరు మండలంలోని పాపం పల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు నాణ్యత గల దుప్పట్లను పంపిణీ చేశారు. మొత్తం రూ.15 వేల విలువగల దుప్పట్లు, రోగికి ఆర్థిక సాయం అందించి తామున్నామంటూ భరోసా కల్పించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సీనియర్ సభ్యులు సూర్యనారాయణ, శాంతరాజ్, ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ మురళీధర్రావు, కిశోర్, పాండురంగయ్య చేతుల మీదుగాదుప్పట్లను పంపిణీ చేసి దాతృత్వం చాటుకున్నారు

**.ప్రతిభావంతుల విద్యార్థుల కోసం ఎన్నో కార్యక్రమాలు**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ద్వారా వివిధ రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, చలి తీవ్రతకు అనేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు, వృద్ధులకు, బుద్ధి మాంద్యం వారికి ఇలా వివిధ రకాల వారి ఎంతోమందికి దుప్పట్లు పంపిణీ చేశామన్నారు.అందులో భాగంగా విద్యార్థులు ప్రతిభావంతులైన వారికోసం, నిరుపేదల వైద్యం కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం అనంతపురం క్లబ్ లో దంత వైద్యం, నేత్ర, గుండె వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలియజేశారు. వైద్య శిబిరంలో షుగర్, బిపి లాంటి వైద్య పరీక్షలను ఉచితంగా చేయనున్నామన్నారు. పేద ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం 50 కుటుంబాలకు పైగా నాణ్యమైన దుప్పట్లను పంపిణీ చేశారు.

# ప్రకటన ఏజెన్సీలు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి

**అనుమతి లేకుండా బ్యానర్లు, హోర్డింగులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు -నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ హెచ్చరిక**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 8)**
కర్నూలు నగరంలోని కూడళ్ళు, ప్రధాన రహదారులు, గోడలు తదితర ప్రదేశాల్లో అనుమతి లేకుండా బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, డిజిటల్ హోర్డింగులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ స్పష్టం చేశారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ప్రకటన ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన ఆయన, ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 253వ జీవో మార్గదర్శకాలను వివరించారు. పర్యావరణ పరిరక్షణ, నగర సుందరీకరణ లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అందరూ సహకరించాలని కోరారు. ఇకపై సాధారణ, డిజిటల్ హోర్డింగులు ఏర్పాటు చేసే వ్యక్తులు, సంస్థలు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఏడాది పాటు తాత్కాలిక లైసెన్స్‌కు రూ. 20,000, శాశ్వత లైసెన్స్‌కు రూ. 60,000 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. తాత్కాలిక లైసెన్స్ కలిగిన వారు గరిష్ఠంగా 10 హోర్డింగులు ఏర్పాటు చేసుకోవచ్చని, శాశ్వత లైసెన్స్ కలిగిన వారికి అపరిమిత హోర్డింగుల అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. అయితే ప్రతి హోర్డింగ్‌కు ఏటా ప్రత్యేక ఫీజు చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ప్రభుత్వ గోడలపై పెయింటింగ్ చేయాలంటే ముందస్తు అనుమతితో పాటు కార్పొరేషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నగర సుందరీకరణకు భంగం కలిగేలా ఎక్కడబడితే అక్కడ బ్యానర్లు, పోస్టర్లు అతికిస్తే రూ. 30 వేల వరకు జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనుమతి ఉన్న సంస్థలు, వ్యక్తులకే ప్రింటింగ్ సంస్థలు బ్యానర్లు ముద్రించాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే ప్రకటన ఏజెన్సీలు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో డీసీపీ వెంకటరమణ, ఎస్ఐ తిమ్మయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ దివాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మేలిగనూరులో వాల్మీకి బోయల శంఖారావం.

**- వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని అలుపెరుగని పోరాటం. - రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ, రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న.**

**మంత్రాలయం, జనవరి, 8,(రిపబ్లిక్ న్యూస్):**
మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం మేలగనూరు గ్రామంలో నది చాగి, మేలగనూరు గ్రామ వాల్మీకి నాయకులతో వాల్మీకి నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నది చాగి మారెన్న అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరము 2026లో మేలగనూరు రామలింగేశ్వర స్వామి గుడి దగ్గర వాల్మీకుల బోయల శంఖారావం సభతో పోరాటానికి నాంది పలుకుతున్నామని. ఇకనుంచి ఉద్యమాలను ఉధృతం చేస్తామని, గ్రామ గ్రామాన వాల్మీకి సభలు ఏర్పాటు చేస్తామని, ప్రతి మండల స్థాయిలో మీటింగ్లు ఏర్పాటు చేస్తామని వాల్మీకుల అందరిని చైతన్య పరుస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గ స్థాయిలో వాల్మీకుల చైతన్య సభ లు పెడతామని వాల్మీకి బి లక్ష్మణ తెలిపారు. ఇంతకుముందే 40 సంవత్సరాలుగా ఉమ్మడి రాష్ట్రంలో కూడా రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు వాల్మీకి సింహగర్జన లు వాల్మీకి మహాసభలు,పెట్టి రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి బోయాలను ఐక్యత పరిచి చైతన్యవంతం చేయడం



జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ఉంది కనుక ఈసారి తప్పకుండా వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తారని వాల్మీకి బి లక్ష్మణ ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ మన వంతు కృషి చేద్దామని త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని, ఉప ముఖ్యమంత్రి శ్రీ కె పవన్ కళ్యాణ్ ని కలిసి మాట్లాడదామని వాల్మీకి బి లక్ష్మన్నతెలిపారు.

వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించుట ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ కాదని శ్రీ వాల్మీకి బి లక్ష్మణ జోష్యం చెప్పారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులు జగ్గాపురం చిన్న ఈరన్న మాట్లాడుతూ మనమందరం ఐక్యమత్యంతో ఉండి పోరాటాలకు ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని తెలిపారు.



ఇప్పటినుంచి ప్రతి గ్రామం ప్రతి మండలం ప్రతి నియోజకవర్గం లో వాల్మీకి బోయల సమావేశాలు ఏర్పాటు చేస్తామని అందరూ ఐక్యమత్యంతో ముందుకు ముందుకు వచ్చి పోరాటాన్ని ఉధృతం చేద్దామని తెలిపారు.

రాష్ట్ర నాయకులు లంకా రెడ్డి, నది సాగి మారన్న, నది చా గీ పకీరప్ప,కుంటనాల మారెప్ప, కాత్రికి చంద్ర, కుంభ లూరు మహాదేవ, మేలగునూరు వెంకటేశులు వాల్మికుల సభను ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో పోరాడటాన్ని ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు.

ఈ సభకు నది చా గీ మేలగునూరు గ్రామ వాల్మీకి బోయ నాయకులు, వాల్మీకి బోయ ప్రజలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల సంక్షమమే పాస్టర్ల సంఘం లక్ష్యం

**హృదయ సంబంధిత రోగికి ఆర్థిక సాయం**

**అధ్యక్షులు నెహెమ్యా నాగరాజు**

**అనంతపురం ప్రతినిధి,జనవరి 08,( రిపబ్లిక్ న్యూస్):**
పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 67వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గురువారం ఉదయం 9: 30 గంటలకు యేసు కృపా మందిరంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు గారి అధ్యక్షతన వారి ప్రార్థనతో ప్రారంభించారు. దైవ సేవకులు పాటలు పాడి దేవుని స్తుతిస్తూ పాస్టర్. పీ మార్కు ఆరాధన చేశారు.

**ఏలియావలె అభిషేకించబడిన సేవకునిగా కలిగి ఉండాలి**
ముఖ్య ప్రసంగీకులు డాక్టర్. బిషప్ పి పాల్ నిత్యానందం మెస్సయ్య గాస్పల్ మినిస్ట్రీస్ డోన్ "యాకోబు ప్రార్థనలో దేవునితో బ్రతిమిలాడెను, దేవునితో పెనుగులాడెను దేవునితో పోరాడెను అని పేర్కొన్నారు. మహా రోదనతోను ప్రార్థనలను యాచనలను సమర్పించెను, తల్లి గర్భమందు యాకోబు తన సహోదరుని మడిమెను పట్టుకొనెను సూచించారు. అయితే మగసిరి కలవాడై అతడు దేవునితో పోరాడెనని, మనము కూడా దేవుని సన్నిధిలో ప్రార్థనలు చేస్తూ పోరాడే వారిగా ఉండాలని బోధించారు.



**గురువు లేని పరిచర్య గురి తప్పును**
ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ యేసు కృపా మందిరం "ఏలియా ఎలీషా ల సంబంధము, ఎలీషా రెండంతల అభిషేకము కోరుకున్నాడన్నారు. మనము అడిగిన దానిని బట్టి పొందుకుంటాము, పొందుకున్న దానిని బట్టి వాడబడతామని తెలిపారు.

పరిచర్య చేస్తాము కానీ గురువు లేని పరిచర్య గురి తప్పును అని, కావున ప్రతి సేవకుడు ఒక ఏలియా వలె అభిషేకించబడిన సేవకుని గురువుగా కలిగి ఉండాలని బోధించారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు , సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. శాంత వర్ధన్ , పాస్టర్. జహంగీర్ జాషువా , పాస్టర్ లాబాన్ , పాస్టర్ విజయ్ సింహ పాల్గొన్నారు. సలహాదారులు బిషప్ వాసు అనిల్ కాంత్ ,పాస్టర్



గిడియోన్ , పాస్టర్ ప్రకాష్ బాబు , సరళా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**వైద్యం కోసం ఆర్థిక సాయం**
అసోసియేషన్ సభ్యుడైన పాస్టర్ ప్రసాద్ లక్ష్మంపల్లి హృదయ సంబంధిత అనారోగ్యముతో అనంతపురం మార్క్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్నారు. వారి వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయం రూ. 16,200 లను అసోసియేషన్ కమిటీ చేతుల మీదుగా అందజేశారు.

**ఆశీర్వాద ప్రార్థన**
2025 ప్రీ క్రిస్మస్ సందర్భమున వివిధ కారణాలవల్ల క్రిస్మస్ గిఫ్ట్ పొందని దైవ సేవకులకు జనవరి మాసంలో వారికి బహుకరించారు పాస్టర్. పాల్ హొసన్నా మందిరం ప్రార్థించగా బిషప్ వాసు అనిల్ కాంత్ గుత్తి ఆశీర్వాద ప్రార్థన జరిగించారు. తదనంతరం అతిథులను మూమెంటో శాలువాతో సత్కరించారు. ప్రేమ విందుతో కార్యక్రమం ముగించారు.

# స్థానిక సీఐ పుట్టినరోజును పురస్కరించుకొని పునీత ఆంథోని వారి ఆరోగ్య కేంద్రంలో వృద్ధుల చేత కేక్ కట్ చేయించి వృద్ధులకు కేక్ తినిపించిన స్థానిక రిపోర్టర్ స్







**ఆందోల్ ప్రతినిధి జనవరి 8( రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక సీఐ అనిల్ కుమార్ వారి యొక్క పుట్టినరోజును పురస్కరించుకొని జోగుపేట ప్రాంతంలో గల పునీత ఆంథోని వారి ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి వృద్ధులు వారి మధ్యలో స్థానిక సిఐ గారి పుట్టినరోజు ఆ యొక్క ఆశ్రమ ఆవరణలో జరుపుకోవడం చాలా సంతోషంగా భావిస్తూ అక్కడ ఉన్నటువంటి వృద్ధ దంపతులు కేక్ కట్ చేసి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కుటుంబ సమేతంగా ఎల్లప్పుడూ బాగుండేలా వారి యొక్క ఆశీర్వాదాలు వారి మధ్యలో స్థానిక సిఐ గారి పుట్టినరోజు జరుపుకోవడం చాలా శు భ పరిణామంగా భావించడం జరిగింది ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు బుచ్చయ్య బాగయ్య పోచయ్య సంగమేష్ మల్లేశం గౌడ్ ఆశ్రమ పాస్టర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు రాజకీయ ప్రజాప్రతినిధులు క్షమాపణలు చెప్పాలి

**-- ఎమ్మిగనూరును జిల్లాగా ఏర్పాటు చేయాల్సిందే**

**--ఎమ్మిగనూరు జేఏసీ నాయకులు**






**ఎమ్మిగనూరు, జనవరి, 8,(రిపబ్లిక్ న్యూస్):** నియోజకవర్గంలో ప్రధాన కూడలిలో ఎమ్మిగనూరు జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో 5వ రోజు నిరాహార దీక్షలు కొనసాగాయి. ఎమ్మిగనూరు ప్రజలు స్వచ్ఛందంగా ఎమ్మిగనూరు జిల్లా సాధనకు మద్దతు తెలుపుతూ ఉంటే రాజకీయ ప్రజా ప్రతినిధులు మాత్రం స్పందించడం లేదని జేఏసీ నాయకులు ధ్వజమెత్తారు. ఎమ్మిగనూరు రాజకీయ ప్రజా ప్రతినిధులు తక్షణమే ఎమ్మిగనూరు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు ప్రజలను కేవలం ఓట్లకు సీట్లకు మాత్రమే కావాలనుకుంటే రాబోయే రోజుల్లో రాజకీయ నాయకుల పరిస్థితి వేరే లా ఉంటుందని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ముఖ్యంగా వైసిపి పార్టీ నాయకులు ఎమ్మిగనూరు ప్రజల మీద ఉండే నమ్మకాన్ని నిరూపించుకోవాలని ఆదోని జిల్లాకు మద్దతు తెలిపి ఆదోని జిల్లాకు అడ్డుపడింది మీ పార్టీ నే అని విమర్శించారు. గత మీ ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజనలో రాయలసీమ ప్రాంతాన్ని మరిచి ఈ పశ్చిమ ప్రాంతంపై కక్ష కట్టి ఆదోని ని జిల్లా చేయలేదని మరి ఇప్పుడు ప్రస్తుతం రాజకీయ లబ్ధి కోసం ఉనికి కోసం వందల వాహనాలతో వెళ్లి మద్దతు ఇవ్వడం చాలా హాస్యాస్పదమని దుయ్యబట్టారు. ఇప్పుడు ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్ష కోరిక మేరకు ఎమ్మిగనూరు జిల్లాకు మీ సంపూర్ణమైన మద్దతు ఉందా లేదా అనేది ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య చార్లెస్ రాజోలప్ప రాము పరమేష్ ఓబులేషు పేటయ్య గోవిందమ్మ రఘు తదితరులు పాల్గొన్నారు

## సొసైటీ బ్యాంక్ చైర్మన్, మండల కన్వీనర్ కు సన్మానం





**చిప్పగిరి, జనవరి, 8, (రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి బిల్దోన సొసైటీ బ్యాంక్ నందు గురువారం బెల్దోన సోసైటీ బ్యాంక్ చైర్మన్ కొండ రామాంజనేయులు, చిప్పగిరి మండల కన్వీనర్ పురుషోత్తం,ను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు సురేంద్ర చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సీఐ చేతుల మీదుగా సిరి క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆందోల్ ప్రతినిధి జనవరి 8( రిపబ్లిక్ న్యూస్)** ఆందోల్ మండలం జోగుపేట పట్టణ సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న గొప్ప మనసున్న నాయకుడు వీధి నిర్వహణలో తనదైన శైలిలో ప్రజలను ఆకర్షించే విధంగా ఒక మంచి బాధ్యత గల వృత్తిలో ఉండి తన వద్దకు వచ్చిన ప్రజలతో ఎంతో కలుపు మేలుపు గా ఉంటూ అందరి మనసులు మన్నన పొందే విధంగా తను ఎంతో సేవా కార్యక్రమాల్లో ముందుంటూ ప్రతి చిన్న నుంచి పెద్ద వయసు వాళ్లదాకా అందర్నీ గౌరవప్రదంగా పలకరిస్తూ ఆప్యాయతంగా ప్రేమతో అందరూ నా వాళ్ళు అంటూ తనపై ఉన్న బాధ్యత ఎంతో గొప్పదని దాన్ని నిర్వర్తించడంలో నాపై ఎంతో బాధ్యత ఉందని ప్రజలకు నా వంతు సేవ చేసే దయ గుణాలను ముందుకు తీసుకుపోవడంలో శక్తివంచన లేకుండా వృత్తిని కొనసాగిస్తున్నారని కొనియాడుతూ ఆయన చేతుల మీదుగా ఈరోజు సిరి క్యాలెండర్ను ఆవిష్కరణచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు సిరి రిపోర్టర్ బాగయ్య బుచ్చయ్య సంగమేష్ మల్లేశం గౌడ్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బరిలో బిఆర్ఎస్ నాయకుడు బబ్లు



**అందోల్ జనవరి 8 ( రిపబ్లిక్ న్యూస్)** అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డ్ నుండి బిఆర్ఎస్ పార్టీ బరిలో ఉంటానని ఆశీర్వదిస్తే అభివృద్ధికై ప్రజల కష్టాలు తీరుస్తానని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఒకే పార్టీ ఓకే జెండా ప్రస్తుతం అందోల్ జోగిపేట్ మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ బరిలో ఉన్నానని ఆయన అన్నారు .మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులు తనకే ఉన్నాయంటూ 7వ వార్డ్ కౌన్సిలర్ బరిలో నేను ఉంటానని బబ్లు ఆవేదన వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బరిలో బిఆర్ఎస్ నాయకుడు శివకుమార్



**అందోల్ జనవరి 8 ( రిపబ్లిక్ న్యూస్)** అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డ్ నుండి బిఆర్ఎస్ పార్టీ బరిలో ఉంటానని ఆశీర్వదిస్తే అభివృద్ధికై ప్రజల కష్టాలు తీరుస్తానని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఒకే పార్టీ ఓకే జెండా ప్రస్తుతం అందోల్ జోగిపేట్ మున్సిపల్ 7వ వార్డు కౌన్సిలర్ బరిలో ఉన్నానని ఆయన అన్నారు .మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులు తనకే ఉన్నాయంటూ 7వ వార్డ్ కౌన్సిలర్ బరిలో నేను ఉంటానని శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

# మార్కెట్ యార్డ్ పీఠంపై తొలి మహిళా చైర్ పర్సన్

### అట్టహాసంగా సాగిన బల్లా పల్లవి ప్రమాణస్వీకారోత్సవం

### హాజరైన ఎమ్మెల్యేలు దగ్గుపాటి, సింధూరరెడ్డి, ఎంపీ అంబికా, టీసీ వరుణ్, పల్లె రఘునాథ్ రెడ్డి కూటమి పార్టీల నాయకులు

### ఒక మహిళ ఏం చేస్తుందన్న దానికి సమాధానంగా నా పనితీరు ఉంటుంది.. బల్లా పల్లవి -ఎమ్మెల్యే దగ్గుపాటి సహకారంతో నెంబర్-1 స్థానంలో నిలబెడుతా

### మార్కెట్ యార్డ్ ను వైసీపీ వారు సర్వనాశనం చేశారన్న దగ్గుపాటి -10-15శాతం వృద్ధి రేటు చూపిస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి





**అనంతపురం ప్రతినిధి, జనవరి 08, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉన్న అనంతపురం మార్కెట్ యార్డు పీఠంపై తొలిసారిగా ఒక మహిళ కూర్చున్నారు. కూటమి ప్రభుత్వం బల్లాపల్లవి రూపంలో ఒక మహిళకు రైతులకు సేవ చేసే అవకాశాన్ని కల్పించింది. గురువారం చైర్ పర్సన్ బల్లా పల్లవితో పాటు ఇతర పాలక వర్గ ప్రమాణస్వీకారం అట్టహాసంగా సాగింది. ముందుగా ఆమె తన ఇష్టదైవమైన శ్రీషిర్డిసాయినాథుని ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి వైస్ చైర్మన్ అర్షదుల్లా, పాలకవర్గంతో కలిసి అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ని కలిశారు. ప్రమాణ స్వీకారోత్సవం నేపథ్యంలో వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దిశానిర్దేశం చేశారు. అక్కడి నుంచి భారీ ర్యాలీతో నగరంలో మార్కెట్ యార్డుకు చేరుకున్నారు. అనంతరం మార్కెట్ యార్డుకు వచ్చిన బల్లాపల్లవికి పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, ఎంపీ అంబికా లక్ష్మనారాయణ, అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్, పార్టీ పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, బిజెపి రాష్ట్ర నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, లలిత్ కుమార్, జనసేన నగర అధ్యక్షుడు పొదిలి బాబురావు, ఇతర టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఛైర్ పర్సన్ గా బల్లా పల్లవి, వైస్ ఛైర్మన్ గా అర్షదుల్లాలతో పాటు ఇతర పాలనవర్గ సభ్యులు జాంబవంతుడు, బోయపాటి బాలప్ప, రూపనుగుడి రవికుమార్, దలవాయి మారెక్క, లక్ష్మదేవి, పువ్వాడ లావణ్య, మంజుల, కంఠాదేవి, అవుకు విజయ్ కుమార్, పప్పూరి కృష్ణ, కొడకొండ్ల వెంకటేష్, లక్ష్మ రమణమ్మ, శాంతి సుధలు ప్రమాణస్వీకారం చేశారు.

**వైసీపీ వారు నాశనం చేశారు.. మేము నిలబెట్టి చూపిస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో వ్యవసాయం, మార్కెట్లను సర్వనాశనం చేశారని.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ 18నెలల కాలంలోనే వ్యవస్థల్ని గాడిలో పెట్టారన్నారు. రైతుల పక్షపాతిగా ఉంటూ అనేక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అనంతపురం మార్కెట్ యార్డుకు ప్రత్యేక గుర్తింపు ఉందని.. కానీ దానిని వైసీపీ నాయకులు సర్వ నాశనం చేశారన్నారు. ఎక్కడా చిన్న అభివృద్ధి చేయకుండా సొంత ఆదాయమే చూసుకున్నారన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో ఒక మహిళకు అవకాశం కల్పించామని.. కచ్చితంగా మార్కెట్ ను ఉన్నత స్థానానికి తీసుకెళ్తామన్నారు. ఈ నూతన పాలక వర్గంలో 10 నుంచి 15శాతం వృద్ధి చూపిస్తామన్నారు. నూతన పాలక వర్గం బాధ్యతాయుతంగా పని చేయాలని ఆయన సూచించారు. రైతులకు సేవ చేసే అవకాశం మీకు ప్రభుత్వం కల్పించిందని.. మార్కెట్ లో రైతులకు అన్ని సౌకర్యాలు ఉండాలన్నారు. పశువుల మార్కెట్ తో పాటు, చీనీ మార్కెట్ ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ 18నెలల కాలంలో రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్క ఎకరాకు కూడా డ్రిప్ ఇవ్వలేదని.. కానీ ఇప్పుడు లక్ష హెక్టార్లకు పైగా డ్రిప్ ఇచ్చామన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్న ప్రతిసారి ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. ఉల్లికి ధరలు పడిపోతే.. రైతులకు హెక్టారుకు రూ.50 వేల సాయం చేసిందన్నారు. కర్నూలు, కడప జిల్లాలకు చెందిన 37,752 మంది రైతులకు 130కోట్ల రూపాయల సాయం చేసిందని వివరించారు. పొగాకు, కోకో, మామిడి రైతులకు కూడా నష్టపోకుండా ఆదుకుందన్నారు. గత ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్





ఫండ్ కింద ఐదేళ్లలో కేవలం 1400 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే.. కూటమి ప్రభుత్వంలో ఈ 18 మాసాల్లోనే రూ.1170 కోట్లు మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ కింద రైతులకు ఇచ్చామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రెండు విడతలుగా మొత్తం రూ.6,310 కోట్లు రైతులకు ఇచ్చామన్నారు. రానున్న రోజుల్లో అనంతపురం జిల్లాలో పండ్ల ఆధారిత పరిశ్రమలు వస్తాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

**మహిళ ఏం చేస్తుందన్న వారికి సమాధానంగా నా పనితీరు**

ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ బల్లా పల్లవి మాట్లాడుతూ మహిళలకు మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. ఆ రోజు ఎన్టీఆర్ మహిళా కండెక్టర్లను తీసుకురావడం, ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తే.. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాల ద్వారా కొత్త విప్లవాన్ని తీసుకొచ్చారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మహిళకు తొలిసారి స్పీకర్ గా అవకాశం కల్పించారన్నారు. ఇలా టీడీపీ ప్రతిసారి మహిళలకు ప్రాధాన్యత ఇస్తోందని.. ఇందులో భాగంగానే నాకు మార్కెట్ యార్డులో ఛైర్మన్ పదవిని తొలిసారి మహిళగా తనకు అవకాశం కల్పించారన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి నా తండ్రి సుబ్బానాయుడు పార్టీలో ఉన్నారన్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలంటే అనేక ఇబ్బందులు ఉంటాయని అయినప్పటికీ నా భర్త బల్లా సురేష్ 2014సమయం నుంచి ఎంతో ప్రోత్సహిస్తున్నారన్నారు. నాకు ఆ రోజు నుంచి ఈ రోజు భర్త సహకారం లేకుంటే ఏమీ సాధించలేనన్నారు. చాలా మంది మహిళకు మార్కెట్ యార్డ్ పదవి ఇస్తే ఏం చేస్తారన్నారని.. వారి సమాధానంగానే నా పనితీరు ఉంటుందన్నారు. తన తండ్రి రైతు అని ఆ కష్టం నాకు తెలుసునని.. రైతులను తన కుటుంబసభ్యులుగా భావిస్తూ వారికి సేవలందిస్తానన్నారు. గతంలో వైసీపీ నాయకులు మార్కెట్ యార్డును నాశనం చేశారని.. ఇక్కడున్న సవాళ్లను కచ్చితంగా ఎదుర్కొంటానన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సహకారంతో సమస్యలను పరిష్కరించి.. మార్కెట్ ను నెంబర్-1 స్థానంలో నిలుపుతామన్నారు. పార్టీ అధిష్టానంతో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటికి ఎప్పటికీ రుణపడి ఉంటానని.. నాకు అప్పగించిన బాధ్యతల్ని సమర్థవంతంగా నిర్వహిస్తానని బల్లా పల్లవి అన్నారు..

**మార్కెట్ యార్డుకు ఒక చరిత్ర ఉంది..ఎంపీ అంబికా**

అనంతపురం మార్కెట్ యార్డుకు ఒక చరిత్ర ఉందని.. 19ఎకరాలు విస్తీర్ణంలో సువిశాలంగా ఏర్పాటు చేశారన్నారు. అనేక సంవత్సరాలుగా చీనీ విక్రయాలకు రాష్ట్రంలో మార్కెట్ కు 2వ స్థానం ఉందన్నారు. ప్రస్తుత పాలనవర్గంలో మార్కెట్ ఆదాయాన్ని పెంచడమే కాకుండా రైతులు మరిన్ని సేవలు అందుతాయన్నారు. రాష్ట్రంలో ఏ రకం పండు అయినా పండేది ఒక్క అనంతపురం జిల్లాలోనేనన్నారు. ఈ పంటల్ని మరింత ప్రోత్సహించేలా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో సమిష్టి కృషితో మార్కెట్ యార్డును ఉన్నతస్థానానికి తీసుకెళ్తామని ఎంపీ అంబికా తెలిపారు.

---

## చట్ట బద్ధత లేని లంబాడిలు ఎస్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం తొందరగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాకలు చెయ్యాలి.

### అన్ని నివేదికల ప్రకారం లంబాడిలు ఎస్టీలు కాదు.రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం. బాపూరావు.

### పిఎం జన్మన్ యోజన కింద ఆదివాసీలకు గృహాలు మంజూరు చెయ్యాలి.







**ఆదిలాబాద్ 8 జనవరి (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** గురువారం సోయం. బాపూరావు నేతృత్వంలో ఢిల్లీలో కేంద్ర గిరిజన శాఖ మంత్రి జ్యుయల్ ఒరం, సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయకేని కలిశారు. తెలంగాణ రాష్టంలో ఎన్నో యేండ్లుగా ఎస్టీలుగా చలామణి అవుతున్న లంబాడిలు ఎస్టీలు కాదని, తాము రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వలకు ఇప్పటికే ఎన్నో సార్లు రుజువులతో సహా నివేదికలు అందజేశామన్నారు. సుప్రీంకోర్టులో కేసు త్వరిత గతిన పూర్తి అయితే నిజమైన ఆదివాసీ జనాలకు న్యాయం జరుగుతుందన్నారు.ఆర్టికల్ 342 ప్రకారం చట్టభద్దత లేని లంబాడిలను ఎస్టీలో కలపలేదని దానికి సంబందించిన ఆధారాలను, పార్లమెంట్ కమిటీల నివేదికలను మంత్రులకు అందజేశామన్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలకు ఫారెస్ట్ అధికారులు ముప్పు తిప్పలు పెడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఇప్పటి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కుమ్మరి కుంట, దొంగ చింతగూడ, చెంచుగూడ, బిర్సయి పేట్, సోనేపుర, ధర్మాజిపేట్ ఆయా గ్రామాల్లో నివాసం ఉంటున్న ఆదివాసీలకు కేంద్ర ప్రభుత్వం పిఎం జన్మన్ యోజన కింద ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఫారెస్ట్ కోర్ ఏరియా లో ఉన్న గ్రామాల్లో నివాసం ఉండడానికి సైతం ఆదివాసీ జనాలకు ఇండ్లు లేవని, ఎప్పటికైనా ఐటీడిఏకు అనుసంధానంగా ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని గిరిజన శాఖ మంత్రి సహాయ మంత్రులను కోరారు.తదనంతరం ఈనెల 20వ తేదీన వచ్చే తీర్పు కేసు పురోగతిపై సుప్రీంకోర్టు న్యాయవాది అలాంకి రమేష్ గారితో చర్చించి రాబోయే రోజుల్లో వ్యవహరించాల్సిన విషయాలపై చర్చించారు.ఈ సందర్భంలో ఆదివాసీ తొమ్మిది తెగల ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షులు చుంచు.రామకృష్ణ, ఆధార్ సొసైటీ ట్రేజరర్ మెట్ల.పాపయ్య,ఆదివాసీ అడ్వాకెట్ అసోసియేషన్ న్యాయవాదులు అరేం.పాపారావు, వాసం.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ చైర్మన్గా రిజర్వేషన్ ఎస్సీలకు ఇవ్వాలి :ఎంఆర్పిఎస్ డిమాండ్..



**రాయికల్ పట్టణం జనవరి 08( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల పట్టణం కేంద్రం లోబెజ్జంకి సతీష్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధిఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశంలో పాల్గొన్న దుమల గంగారాం మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులువారు మాట్లాడుతూ జగిత్యాలలో మున్సిపల్ ఏర్పడిన నుండి ఇప్పటివరకు మున్సిపల్ చైర్మన్ ఎస్సిల రిజర్వేషన్ రాలేదు అని అన్నారు, జనాభ దామాశ ప్రకారం మున్సిపల్ చైర్మన్ ఎస్సిలకు రిజర్వేషన్ ఇవ్వాలి అని డిమాండ్ చేస్తూ, గత రాష్ట్ర ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్వహించిన సామాజిక సర్వే లెక్కల ప్రకారంగా ఎస్సీల జనాభా ఐదు నుంచి 6 వేల వరకు ఉన్నట్టు సర్వే చెప్తా ఉంది సర్వే లెక్కలఅనుగుణంగా మాకు మున్సిపల్ చైర్మన్ రిజర్వ్ చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ ఎస్సిలు అంటే కేవలం ఓటు వేసే యంత్రం లాగా అన్ని రాజకీయ పార్టీలు చూస్తా ఉన్నాయి. మాకు రాజకీయంగా రావలసిన హక్కు మాకు ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వడం లేదు మా దళితులను రాజకీయంగా అనుగదొక్కాలని అన్ని రాజకీయ పార్టీలు చూస్తా ఉన్నాయి ఇప్పటికైనా అన్ని పార్టీలకు చెందిన నాయకులు స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకొని మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్సీ రిజర్వేషన్ అయ్యేవిధంగా చూడాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సంగెపు ముత్తు మాదిగ ఎమ్మార్పీ జగిత్యాల నియోజకవర్గ కోకన్వీనర్ పొడేటి సునీల్ మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు

## విజ్ఞాన యాత్రలో రాయికల్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు



**రాయికల్ పట్టణం**

**జనవరి 08( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు కు చెందిన విద్యార్థులు క్షేత్ర పర్యటన లో భాగంగా గురువారం యాదగిరిగుట్ట,స్వర్ణ గిరి, గోల్కొండ కోట రామదాసు బందీ ఖానా,హైదరాబాద్ ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాలను సందర్శించి శిల్పకళా వైభవాన్ని, ఆనాటి చారిత్రక ప్రాధాన్యతను ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు ఈ పర్యటనలో పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ పి.రమేశ్, యండి రాజమహ్మద్ ఎ.పద్మ,జి.తరంగిణి,యస్ శోభ,పి.సృజన, విద్యార్థులు పాల్గొన్నారు

### రామోజీపేట శివారులో అక్రమ ఇసుక నిలువలపై

## రెవెన్యూ శాఖ మెరుపు దాడులు

### -200 ట్రిప్పుల ఇసుక డంపు స్వాధీనం




**రాయికల్ పట్టణం జనవరి08( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామోజీపేట గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన భారీ ఇసుక డంపును గురువారం రోజున రాత్రి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రెవెన్యూ శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి. రాయికల్ మండలం రామాజీపేట శివారులో సుమారు 200 ట్రిప్పుల ఇసుక నిల్వలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి ఇసుక నిలువలు చేసినటువంటి వ్యక్తులను గుర్తించి తక్షణ చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలపడం జరిగింది. ఇటీవల రామోజీపేట పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా. నిలువలు జరుగుతున్నాయి అన్న సమాచారం అధికారులకు అందడంతో వెంటనే రంగంలోకి దిగారు. తనిఖీల సమయంలో హనుమతులు లేకుండా నిలువచేసిన ఇసుక డంపును గుర్తించిన అధికారులు. నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అక్రమ ఇసుక తవ్వకం. నిలువలు. రవాణాపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలు పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ 48.85 లక్షల ఆదాయం



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 08 రిపబ్లిక్ న్యూస్** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు హుండీ లెక్కింపు ద్వారా రూ 48,85,165లు ఆదాయంగా సమకూరినట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. గురువారం అమ్మవారి సన్నిధానం వద్ద గల ఆడిటోరియంలో 31 రోజులుగాను నిర్వహించిన కుండి లెక్కింపు ద్వారా నగదు తో పాటు 19 గ్రాముల బంగారం, 292 గ్రాములు వెండిని భక్తులు అమ్మవారికి ముడుపులుగా చెల్లించినట్లు ఆయన వివరించారు. అదేవిధంగా రూ 28,943లు ఆదాయంగా సమకూరిందన్నారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ ,గ్రామీణ బ్యాంకు సిబ్బంది, పోలీసు సిబ్బంది, ఆలయ అర్చక అధికార సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

# రైతులందరికీ యూరియా పంపిణీ



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 08 రిపబ్లిక్ న్యూస్** మండలంలోని రైతులందరికీ యూరియాని పంపిణీ చేస్తున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. చౌడేపల్లి మండలం పంచాయతీ కేంద్రం పెద్ద కొండా మరి రైతు సమాచార కేంద్రంలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు అర్హత గల రైతులందరికీ యూరియాను సరఫరా చేస్తారన్నారు. అందించే సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలన్నారు తద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూల చంద్రమౌళి, ఆవుల రామచంద్రయ్య, నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

# విజయ వాణి విద్యా సంస్థలలో చిత్రలేఖన ప్రదర్శన



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 08 రిపబ్లిక్ న్యూస్** మండలంలోని విజయవాడలో గల విజయ వాణి విద్యా సంస్థలలో చిత్రలేఖన ప్రదర్శన నిర్వహించారు మూర్తి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిత్రలేఖకుడు బాలాజీ ఆధ్వర్యంలో విద్యార్థులు వేసిన చిత్రలేఖనులను దాదాపు 6వేల ప్రింట్లను ప్రదర్శనకు పెట్టారు. ఈ ప్రదర్శనను చూసేందుకు విద్యార్థులు ఆసక్తి కనబరిచారు విద్యార్థులు చిన్నతనం నుంచి చిత్రలేఖనంపై శ్రద్ధ చూపితే భవిష్యత్తు బాగుంటుందని ఈ సందర్భంగా నాయుని చంద్రశేఖర్ మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాణి విద్యా సంస్థల ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపల్ ఎన్నికలలో

# చతుర్ముఖ పోటీ ఉండే అవకాశం?










**రాయికల్ పట్టణం జనవరి 08( రిపబ్లిక్ న్యూస్)**రాబోయే మున్సిపల్ ఎన్నికలలో రాయికల్ మున్సిపాలిటీకి ఎన్నికల్లో వివిధ పార్టీల అభ్యర్థులు ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటూ పోతున్నారు ముఖ్యంగా టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలే కాకుండా జనసేన కూడా ఈసారి పోటీలో ఉండే విధంగా ఉంది ఈ చతుర్ముఖ పోటీలో ఎవరు గెలుస్తారు!ఎవరు ఓడిపోతారు!! అనేది కాకుండా టిఆర్ఎస్ నుండి వచ్చిన సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డికి తలనొప్పిగా మారారు వీరిద్దరి మధ్య రాముడు జీవన్ రెడ్డి!రావణుడు సంజయ్ కుమార్ భావించుకుంటున్నారు జీవన్ రెడ్డి!! ఇక ఇప్పుడు పార్టీ గుర్తులపై మున్సిపల్ ఎన్నికలు జరుగుతుంటాయి మరి కాంగ్రెస్ నుండి జీవన్ రెడ్డి వర్గానికి కాంగ్రెస్ సీట్లు వస్తాయి లేక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి పార్టీల టికెట్ ఇస్తారా మరి ఎలా అని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు ఇప్పటికే కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మేకల రమేష్ తన వర్గాన్ని 12 వార్డులను 24 మంది సభ్యులను తయారుచేసి రంగంలో దిగేశీదుకు పూర్తి ప్రయత్నం చేస్తున్నారు ఇలా ఉండగా మాజీ చైర్మన్ తన వర్గాన్ని కూడా తయారుచేసి రంగములో దిగేందుకు వద్దశీగావున్నారు కానీ నోటిఫికేషన్ వచ్చేదాకా బహిరంగంగా పోటీ చేస్తామని చెప్పలేరూ అదికాక మాజీ వైస్ చైర్మన్ గంద్ర రమాదేవి మునిసిపల్కు చైర్మన్ జనరల్ అయితే తాను కూడా చైర్మన్ లిస్ట్ లో రేసులో ఉన్నట్టు తెలుస్తుంది ఆమె కూడా ఒక వర్గాన్ని తయారుచేసినట్లు తెలిసింది ముఖ్యంగా మొన్న పవన్ కళ్యాణ్ కొండగట్టుకు వచ్చినప్పుడు జగిత్యాల నియోజకవర్గం కార్యకర్తల మీటింగ్లో తప్పనిసరిగా మన జనసేన మునిసిపల్ ఎన్నికల్లో పోటీలో ఉండాలని ఎవరెవరు పోటీ లో ఉంటారో వారికి బి పాములు ఇస్తామని స్వయంగా పవన్ కళ్యాణ్ తెలిపారు ఇక బిఆర్ఎస్ పార్టీ నుండి గతంలో 9 సీట్లు గెలిచి మొదటి స్థానంలో ఉన్న బిఆర్ఎస్ ఈసారి అన్ని స్థానాలకు పోటీ చేసే అవకాశం ఉంది కానీ బిఆర్ఎస్ లో బలమైన నాయకులు పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్ మేకల కాంతారావు శ్రీరాములు సత్యనారాయణ వల్ల కొండ మహేశ్వర గౌడ్ తురుగా శ్రీధర్ రెడ్డి మహేందర్ కనక మరామ్ పెల్లి సాయికుమార్ పోటీలో ఉండే విధంగా రంగంలో దిగుతున్నట్టు సమాచారం అయితే జనరల్ అయితే తురుగా శ్రీధర్ రెడ్డి చైర్మన్గా బీసీ జనరల్ అయితే మ్యాకెలా కాంతారావు, ఎలిగేటి అనిల్ కుమార్ చైర్మన్లుగా రేస్ లో ఉన్నరు అలాగే రిజర్వేషన్ ఎస్ సి అయితే మారశీపల్లి సాయికుమార్ చైర్మన్ అధ్యక్షుల రేస్ లా ఉన్నారు కాంగ్రెస్ నుండి చైర్మన్ రేస్ లో బీసీ నుండి మేకల రమేష్ జనరల్ అయితే కొయ్యడి మహిపాల్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ మాజీ ఉప సర్పంచ్ బాపూరావు నర్సయ్య లేక అతని కొడుకు చైర్మన్రేస్ లో ఉన్నరు అదికాక భారతీయ జనతా పార్టీ కూడా పట్టణము లో మంచి పట్టు ఉన్న కార్యకర్తలు ఎంపిక చేసి మొత్తం 12 వార్డులలో పోటీ చేసి చైర్మన్ పీఠాన్ని అదిరోహిశీచాలని తాహ తహ లాడుతున్న బిజెపి ప్రజాస్వామ్యం లో ప్రతి ఒక్కరు కౌన్సిలర్ గా పోటీ చేయవచ్చు రాయికల్ లో పూర్తి పట్టు పెంచుకున్న బిజెపి కి ఈసారి చైర్మన్ పీఠం మాదేనని బిజెపి పార్టీ వర్గాలు చెబుతున్నాయి గత అసెంబ్లీ ఎన్నికల్లో రాయికల్ లో అత్యధికంగా ఓట్లు తీసుకున్న పార్టీ మాది అని వారు అంటున్నారు ఇక జనసేన పార్టీ మున్సిపల్ పట్టణంలో గల 12 స్థానాలు పోటీ చేస్తామని గెలుపు ఓడటం సహజమేని మా పార్టీ పట్టు నిరూపిస్తామని వారు అంటున్నారు రిజర్వేషన్లు జనరల్ వస్తే బిజెపి పక్షాన కురుమల్లారెడ్డి పోటీలో ఉండే అవకాశం ఉంది బీసీ అయితే పట్టణ మాజీ బీజేపీ అధ్యక్షుడు కల్లెడ ధర్మపురి పోటీలో ఉండే అవకాశాలు ఉన్నాయి

# 10న గడ్డంవారిపల్లి బోయకొండ గంగమ్మ ఆలయంలో కుంభాభిషేకం



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 08 రిపబ్లిక్ న్యూస్** మండలంలోని పంచాయతీ కేంద్రం గడ్డం వారి పల్లి బోయకొండ గంగమ్మ ఆలయంలో కుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ టి గిరి బాబు తెలిపారు. అదే విధంగా 11న గంగజాతర ఉంటుందన్నారు. భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

# గుత్తి కోట నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

## రంగారావు కుటుంబ సభ్యులు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**గుత్తి జనవరి 08( రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి కోట సంరక్షణ సమితి, గుత్తి కోట నమూనా తో నూతన సంవత్సరం పురస్కరించుకొని రూపొందించిన 2026 క్యాలెండర్ ను గౌతమేశ్వర ఆలయ అభివృద్ధి చైర్మన్ శ్రీ శేఖర్ రెడ్డి గుత్తి ఆర్. ఎస్. లోని ఆర్. కె. ఫంక్షన్ హాల్ లో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గుత్తి కోట సంరక్షణ సమితి పోరాటానికి తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని, రాబోయే కాలంలో గుత్తి కోట ప్రాంతం పర్యటకులతో కళకళలాడుతుందని, గౌతమేశ్వర ఆలయం కూడా ఆధ్యాత్మికంగా, పర్యటకంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిశీచారు. ఈ సందర్బంగా గుత్తి కోట సంరక్షణ సమితి గౌరవ సలహాదారులు గుత్తి కోట వాస్తవ్యులు హైదరాబాద్ లో స్థిర పడిన శ్రీ బిల్లేకల్లు రంగనాథ్ రావు కుటుంబ సభ్యులు పంపిన దుప్పట్లను పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో సమితి అధ్యక్షులు విజయభాస్కర్, గౌరవ సలహాదారులు బాబా సాహెబ్, శివ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తిరుమలయ్య, పోతురెడ్డి, సామజిక కార్యకర్త ఆటో నజీర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో మునిసిపల్ ఎన్నికల కొరకై జనసేన పార్టీ అడక్ కమిటిలు





**రాయికల్ పట్టణం జనవరి08( రిపబ్లిక్ న్యూస్)**తెలంగాణలో జనసేన పార్టీ నీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆడ్ అక్ కమిటీ నీ నిర్ణయించారు ఇప్పుడున్న అన్నీ కమిటీలు రద్దు అయినాయి త్వరలో ఈ ఆడ్ అక్ కమిటీ నిర్ణయించబడుతుందిఆ కమిటీ సభ్యులు రాష్టంలోని జిల్లా మరియు నియోజకవర్గల వారీగా ఇంచార్జిల సారథ్యంలోనియోజకవర్గ మండల స్థాయిలో బాధ్యతాయుతంగా క్రియా శీలకంగా పార్టీ కోసం పని చేసే వారిని గుర్తించి కమిటీలు నిరాయిస్తారుజగిత్యాల నియోజకవర్గం స్థాయిలో నిర్ణయించబడ్డ మండల వారీగా సభ్యుల వివరాలు జగిత్యాల పట్టణం చింత సుదీర్ గట్ల శ్రీకర్ కిరణ్ సింగ్జగిత్యాలరూరల్బొల్లి రాముశనిగరపు రాకేష్బొల్లి లక్ష్మన్రాయికల్ మండలంకాసావేణి మల్లికార్జున్ బత్తిని బాబు అల్లే పవన్ సారంగాపూర్ మండలం తోకల శ్రీధర్ ఎడమల జై పాల్ రెడ్డి బెక్కశీ ప్రవీన్ కావున నియోజకవర్గం లోని జనసేన జన సైనికులు పార్టీ కోసం క్రియశిలకంగా పని చేయాలనుకునే వారు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి ని సంప్రదించగలరు అలాగే త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నుకల్లో పోటీ చేయాలనుకునే వారి వివరాలు ఆయా కమిటీల సభ్యులు వారి యొక్క వివరాలు జగిత్యాల ఇంచార్జీ దృష్టికి తీసుక రాగలరు మండల వారీగా ఆడ్ ఆక్ కమిటీ సభ్యుల వివరాలు అలాగే మున్సిపల్ ఎన్నాకల్లో పోటీ చేయాలనుకునే వారి వివరాలు నియోజకవర్గం ఇంచార్జి బెక్కశీ జనార్దన్ ద్వారా జనసేన పార్టీ రాష్ట్ర అధినాయకత్వానికి నివేదిక వెళు ్తుంది

# జంట హత్యల కేసులో నిందితుల అరెస్ట్

## పరారీలో 8 మంది ముద్దాయిలు

## మూడు రోజుల్లోనే 12 మంది ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులు





**ఎమ్మిగనూరు, జనవరి, 8(,రిపబ్లిక్ న్యూస్)** ఎమ్మిగనూరు మండలం కందనతి గ్రామంలో5.1.26 జరిగిన జంట హత్యల కేసులో ఈరోజు అనగా 8.1.2026వ తేదీ హత్య చేసిన 20 మందిలో 12 మంది యొక్క ఆచూకీ కనుక్కొని కర్నూలు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎన్ భార్గవి మత్రివాడ పర్యవేక్షణలో రాబడిన సమాచారం నిమిత్తం ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ చిరంజీవి, ఎమ్మిగనూరు రూరల్ ఎస్సై కే శ్రీనివాసులు మరియు ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది వారిని పంచాయతీ దారుల సమక్షంలో వెంకటగిరి గ్రామ శివారులో ఉండే శ్రీనివాసులు మరియు కిషోర్ ఇటుకల బట్టీల వద్ద సాయంత్రం 6: 20 గంటలకు అరెస్టు చేసి వారి వద్ద నుండి హత్య చేయుటకు ఉపయోగించిన మారణాయుధాలు, ట్రాక్టర్ను, మరియు రెండు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకోవడం అయినది. గత రెండు సంవత్సరాల కిందట బోయ బిక్కి తునకల రవి ఇంటి ముందు పబ్లిక్ నీళ్ల కొళాయి ఉండగా ఆ వీధిలో ఉండే వారంతా పట్టుకునేవారని అయితే అదే వీధిలో ఉన్న బోయ గోవిందు అనునతడు అక్కడే కొత్త ఇల్లు నిర్మించుకుంటూ అదే నీళ్ల కొళాయి నుండి తన ఇంటికి క్యూరింగ్ చేసుకోవడానికి కొళాయికి పైపు వేసుకునే వాడని అందుకు వీధిలో ఉండే ప్రజలకు నీళ్లు తక్కువగా వచ్చేవని అంతేగాక గోవిందు మరియు అతని తమ్ముడు నరసయ్య రోడ్డుపైకి ఇల్లు కట్టుకోవడం వలన రాకపోకలకు ఇబ్బంది కలిగించడం వలన అడుగుటకు వెళ్ళిన బోయ బిక్కి తునకల రవిని మరియు బోయ బిక్కి తునకల నరసింహులను గోవిందు కుటుంబీకులు రవి మరియు నరసింహులను కొట్టి చంపి ఉన్నారని ఆ తర్వాత చంపిన వారు జైలుకు వెళ్లి సుమారు రెండు సంవత్సరాలు ఊరిలో రాకుండా 2025 సంవత్సరం దసరా పండుగకు ఊరిలోకి రాగా, చనిపోయిన బోయ బిక్కి రవి అన్నదమ్ములు మరియు బోయ బిక్కి నర్సింలు కొడుకులు మరియు వారి దాయదులందరూ పాత కక్షలు మనసులో పెట్టుకొని ముద్దాయిలందరూ ఐదు ఒకటి 2026వ తేదీన ఉదయం 11:30 గంటలకు బోయ గోవిందు పొలం నుండి ట్రాక్టర్లు తన భార్య,కొడుకుతో వస్తుండగా కాపు కాసి ట్రాక్టర్ తో అడ్డగించి హత్యాయత్నం చేయగా గోవిందు,అతని భార్య వీరేష్ అమ్మ,కొడుకు లోకేంద్రలు గాయాలు తో తప్పించుకొని పోగా వారందరూ పరమేష్ ఇంటి లోకి వెళ్లి పరమేష్ చంపి అతని భార్యను నరికి తర్వాత వారు పొలం నుండి వస్తున్న బోయ వెంకటేష్ను అందరు కలిసి నరికి చంపినారు. ఇప్పుడు అరెస్టు అయిన ముద్దాయిలు 12 మంది వివరములు బిక్కి సీతారాముడు, బిక్కి రాముడు, బిక్కి వెంకటేష్, బిక్కి కేశవ, బిక్కి నరసింహులు, బిక్కి శంకరన్న, బిక్కి శ్రీహరి, బిక్కి విష్ణువర్ధన్, బిక్కి హరిబాబు, బిక్కి అశోక్, బిక్కి మల్లేష్, బిక్కి అంజినప్ప. వీరిని అరెస్టు చేసి రిమాండ్ కి పంపించడం జరిగిందని డిఎస్పి భార్గవి తెలిపారు. మిగతా వారిని కూడా త్వరలో పట్టుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# విద్యుత్ మోటార్ల వైర్లు చోరీ

## భోజనం గ్రామంలో నెల రోజుల్లో నాలుగుసార్లు చోరీ

## ఈర్లపాడు, లింగాపురం రామాపురం గ్రామాల్లో తీగల అపహరణ -బెంబేలెత్తిపోతున్న రైతన్నలు

**బండి ఆత్మకూరు, జనవరి 8, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండలంలో దొంగలు రైతన్నలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. గత నెల రోజుల వ్యవధిలో కేవలం ఒక్క భోజనం గ్రామంలోనే నాలుగు వరుస దొంగతనాలు జరిగి రైతుల విద్యుత్ మోటార్ల తీగలు అపహరించుకుపోవడమే కాకుండా మాధవరం రస్తాలో ఉన్న ఆయిల్ ఇంజన్ ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన బొల్లవరం మల్లేశ్వర రెడ్డి ,నామ మనోహర్ ,గోరికే కమాల్ , వెంకటయ్య, మీటర్ల వైరులతో పాటు మరింత మంది రైతులకు చెందిన సుమారు 500 మీటర్ల మేర విద్యుత్తు మోటార్ల కాఫర్ వైరు అపహరించుకుపోయినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా పైన తెలిపిన బాధిత రైతుల వైరు చోరీకి గురి కావడం ఇది రెండోసారి.గత 20 రోజుల క్రితమే పైన తెలిపిన రైతులు విద్యుత్ వైర్లు మోటార్ల వైర్లు అపహరించుకుపోవడంతో బాధిత రైతులు రబీలో సాగు చేసేందుకు మళ్లీ వైర్లు అమర్చుకున్నారు. కానీ ఇంతలోనే బుధవారం రాత్రి అందరూ నిద్రపోయే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వైర్లు మళ్లీ దొంగిలించారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన సిగిలి మన్సూర్ భాషకు చెందిన ఆయిల్ ఇంజన్ నీ పది రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. వీటితోపాటు భోజన గ్రామ సమీపంలోని అయ్యగారి తోట వద్ద భోజనం పరమటూరు గ్రామాలకు చెందిన సుమారు 10 మోటార్ల విద్యుత్ వైర్లను సుమారు 400 మీటర్లకు పైగా గత 20 రోజుల క్రితం ఎత్తుకెళ్లారు. అలాగే ఇటీవల ఈర్నపాడు గ్రామానికి చెందిన అన్నం విశ్వనాథరెడ్డికి చెందిన విద్యుత్ మోటారు ఎత్తుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన పెసల సుబ్బరాయుడు, చాకలి నాగన్న లతోపాటు మరింతమంది రైతుల విద్యుత్తు మోటార్ల వైరు సుమారు వెయ్యి మీటర్లకు పైగా అపహరణకు గురైందనీ బాధిత రైతులు తెలిపారు. వీటితోపాటు లింగాపురం గ్రామానికి చెందిన నరసింహారెడ్డి మరో ఇద్దరు రైతులు, రామాపురం గ్రామంలో విద్యుత్ మోటర్లు అపహరణకు గురైనట్లు రైతులు తెలిపారు. బాధిత రైతులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై జగన్మోహన్ ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు తెలిపారు.



## వికసిత్ భారత్ - స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో

# నంద్యాల జిల్లా ముందుండాలి

## వీబీజీ రామ్ జీ ద్వారా ఉపాధి, జీవనోపాధి కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

## ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు ఛైర్మన్ లంకా దినకర్

**నంద్యాల బ్యూరో, జనవరి 7,(రిపబ్లిక్ న్యూస్):**స్వర్ణాంధ్ర విజన్ ఏ2047 లక్ష్యల సాధనకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఇరవై సూత్రాల కార్యక్రమ అమలు ఛైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వికసిత్ భారత్ – స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి మీడియా విలేకరుల సమావేశం నిర్వహించారు. వీబీ–జీ రామ్ జీ, వైద్య–ఆరోగ్యం, విద్య, జల్ జీవన్ మిషన్, అమృత్ 1.0 ఉ 2.0, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఇరవై సూత్రాల కార్యక్రమం (వికసిత్ భారత్ ఉ స్వర్ణాంధ్ర ప్రదేశ్) ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ ఏ2047 లక్ష్యల సాధనకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైద్య, విద్యా రంగాల్లో స్పష్టమైన ఫలితాలు రావాలన్నారు.



### ఉపాధి హామీ - వీబీఉజీ రామ్ జీ

2019–24 మధ్య ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ ఎంటైటిల్మెంట్, వాస్తవ వ్యయం మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయని, లేబర్ వేతనాలు 100 శాతం వినియోగించినట్లు చూపడంలో అనుమానాలు ఉన్నాయని ఛైర్మన్ తెలిపారు. కేవైసీ తర్వాత తగ్గిన లబ్ధిదారులపై స్పష్టత తీసుకురావాలని, అవకతవకలను అరికట్టి నిజమైన కూలీలకు న్యాయం చేయాలని ఆదేశించామన్నారు. పని దినాలు 100 నుండి 125కి పెంపు, రైతులకు 60 రోజుల మినహాయింపు అనంతరం మొత్తం 185 రోజులు కూలి లభించేలా కేంద్రం తీసుకొచ్చిన వీబీఉజీ రామ్ జీ ద్వారా నంద్యాల జిల్లాకు అధిక నిధులు రాబట్టేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

### వైద్య - ఆరోగ్య రంగం

జిల్లాలో 100 శాతం ప్రసవాలు ఆసుపత్రులలోనే జరుగుతున్నాయని తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్ఉడిసెంబర్ మధ్య 21,481 మంది శిశువులు జన్మించారు. జననీ సురక్ష యోజన (జీ్), సుఖీభవ ద్వారా 3,125 మంది గర్భిణీలకు రూ.29.03 లక్షలు, జననీ శిశు సంరక్ష కార్యక్రమం (జీూఖ) కింద రూ.18.55 లక్షలు వినియోగించినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన కింద 2024ఉ25లో మొదటి కాన్పు 7,492, రెండో కాన్పులో ఆడ శిశువు 3,904 మందికి కలిపి 11,396 మందికి నగదు బదిలీ చేశారు. 2025ఉ26 నుండి ఐసీడీఎస్ ద్వారా అమలు చేయగా ఇప్పటివరకు 5,451 మందికి సహాయం అందించారు. ఐఎంఆర్ రాష్ట్ర సగటు 18 కాగా, నంద్యాల జిల్లా 7గా, ఎంఎంఆర్ రాష్ట్ర సగటు 39 కాగా, జిల్లా 36గా నమోదైందన్నారు.

### అనీమియా ముక్త్ భారత్ ఉ స్క్రీనింగ్

రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (=దీూఖ) కింద 2,86,324 మందిలో 2,51,964 మందికి స్క్రీనింగ్ పూర్తి చేసి, 7,267 మందికి రక్తహీనత ఉన్నట్లు గుర్తించి చికిత్స అందిస్తున్నారు. ఆర్కెఎస్కె ద్వారా 41,255 మంది కిశోరఉకిశోరీలను కవర్ చేస్తున్నారు.

### ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవ

డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 1.50 లక్షలకు పైగా వైద్య సేవలు అందించామని తెలిపారు. 108 (30), 104 (34), 102 (19) వాహనాల ద్వారా సేవలు కొనసాగుతున్నాయని, రెస్పాన్స్ టైమ్ తగ్గించేందుకు నిరంతర పర్యవేక్షణ అవసరమని సూచించారు.

### విద్యా రంగం

తల్లికి వందనం పథకం కింద జిల్లాలో 2.49 లక్షల మంది విద్యార్థులకు రూ.325 కోట్లు అందిస్తున్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా 1.39 లక్షల విద్యార్థులకు నోటుపుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులు, ఇతర మౌలిక సదుపాయాలు అందిస్తున్నట్లు తెలిపారు.

### పీఎం శ్రీ - మన బడి మన భవిష్యత్

జిల్లాలో 221 మోడల్ ప్రాథమిక పాఠశాలలు, 44 పీఎం శ్రీ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయి. పీఎం శ్రీ పథకం కింద రూ.6.47 కోట్లు మంజూరు కాగా, రూ.3.21 కోట్లు ఖర్చు చేసి పనులు పూర్తయ్యాయని, మిగిలినవి మార్చి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. మధ్యాహ్న భోజనం ఉ పీఎం పోషణ్ కింద జిల్లాలోని 1,354 పాఠశాలల్లో 1.24 లక్షల విద్యార్థుల్లో 1.15 లక్షల మందికి వారంలో ఐదు రోజులు కోడి గుడ్డుతో పౌష్టికాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

### తాగునీరు - అమృత్, జల్ జీవన్ మిషన్

సురక్షత తాగునీరు స్వర్ణాంధ్ర సాధనలో కీలకమని పేర్కొంటూ, నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 1.0 పనులు పూర్తికావస్తున్నాయని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అమృత్ 2.0 ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులోనూ వేగం పెంచాలని సూచించారు.

## నంద్యాల జిల్లాలో ఫుడ్ కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీ రెడ్డి విస్తృత తనిఖీలు





**నంద్యాల బ్యూరో, జనవరి 7,(రిపబ్లిక్ న్యూస్):**ఫుడ్ కమిషన్ సభ్యులు ఈ. లక్ష్మీ రెడ్డి గారు నంద్యాల జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నందికొట్కూరు, జూపాడుబంగ్లా మరియు ఆత్మకూరు మండలాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలు, జడ్పీ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం (మిడ్ డే మీల్స్), ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు, ఫెయిర్ ప్రైస్ షాపులు (ఎఫ్‌పీ షాపులు), కేజీబీవీ ఆశ్రమ పాఠశాలలు, అలాగే ఆత్మకూరు మండలంలోని కొత్తలచెరువు గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. ముచ్చుమర్రి జడ్పీ పాఠశాలలో వంట నిర్వాహకులు భోజనం సరిగా తయారు చేయడంలేదని గుర్తించిన ఫుడ్ కమిషన్ సభ్యులు, సంబంధిత హెడ్‌మాస్టర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి రోజూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే భోజనం అందించాలని వంట నిర్వాహకులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. కొట్టాల చెరువు గిరిజన ఆశ్రమ పాఠశాలలో వంట సరుకుల నాణ్యత లోపంగా ఉన్నట్లు గుర్తించి, సంబంధిత హెడ్‌మాస్టర్‌కు హెచ్చరిక జారీ చేశారు. సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లతో మాట్లాడి, నాణ్యమైన నిత్యావసర సరుకులు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ సభ్యులతో పాటు జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీ జె. రవి బాబు, సివిల్ సప్లయ్ మేనేజర్ శ్రీ అశ్వత్ నాయక్, ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంటక రాముడు, లీగల్ మెట్రాలజీ అధికారులు మరియు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో హాజరు శాతం పెంచాలి

### - సిడిపిఓ కోటేశ్వరమ్మ




**బండి ఆత్మకూరు, జనవరి 8, (రిపబ్లిక్ న్యూస్):-** అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారుల హాజరు శాతం పెంచాలని సిడిపిఓ కోటేశ్వరమ్మ ఆదేశించారు. గురువారం ఆమె సూపర్వైజర్ రమాదేవితో కలిసి మండలంలోని చిన్నదేవలాపురం, నారాయణపురం,సంత జూటూరు,బరకల కాలనీ నారపరెడ్డి కుంట గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. అందులోని రికార్డులను పరిశీలించి అంగన్వాడి కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. గర్భిణీలు బాలింతలకు పోషకాహారం అందించి పిల్లల పెరుగుదల పర్యవేక్షణ రికార్డుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. చిన్నారులకు ఆటపాటలతో పాటు విద్యా బోధన చేయాలన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వంటగది ఎప్పటికప్పుడు శుభ్రం చేసి నాణ్యమైన ఆహార పదార్థాలతో చిన్నారులకు రుచికరమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### - ఏవో పవన్ కుమార్



**బండి ఆత్మకూరు, జనవరి 8, (రిపబ్లిక్ న్యూస్):-** ఎరువులు, పురుగు మందుల దుకాణం దారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ హెచ్చరించారు. గురువారం ఆయన మండలంలోని సంత జూటూరులోని ఎరువులు పురుగుల మందుల దుకాణలు, బండి ఆత్మకూరులోని మన గ్రోమోర్ సెంటర్ ను తనిఖీ చేశారు. అందులోని రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఎరువులు విక్రయించాలని ఆదేశించారు. క్రిమిసంహారక మందులకు బిల్లులు వేసి ఇవ్వాలన్నారు. అనుమతులు లేని క్రిమిసంహారక మందులు విక్రయిస్తే వారి షాపుల లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. ఆయన వెంట వ్యవసాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బార్య ను కత్తితో పొడిచిన భర్తను అరెస్ట్



**పెద్దవడుగూరు జనవరి 08 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం భీముని పల్లి బార్య ను అత్యాయత్నం చేసిన కేసులో నిందితుడు అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భీమునిపల్లి గ్రామంలో భార్యను కిరాతకంగా చంపాలనే ఉద్దేశంతో భర్త చిన్న ఈశ్వర్ రెడ్డి తన భార్య మాధవిని కత్తితో దారుణంగా హత్య చేయాలని ప్రయత్నం చేశాడు. ఈ దాడిలో భార్య తీవ్రంగా ప్రతిఘటించడంతో ప్రాణాప్యాయ స్థితి నుంచి బయటపడింది. శరీరమంతా కత్తి కాట్లతో ఉన్న మాధవిని చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి. తరలించారు నిందితుడి ని ఈశ్వర్ రెడ్డి కోసం ఎస్సై ఆంజనేయులు తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టి గురువారం గ్రామంలో తనిఖీలు నిర్వహించి అతని అరెస్ట్ చేసి రిమాండ్ పంపించారు ఇందుకు కృషిచేసిన పోలీస్ సిబ్బందిని ఎస్ఐ అభినందించారుద

## డ్రగ్స్ కు దూరంగా విద్యార్థులు, యువత ఉండాలి.

### -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.




**మహానందిజనవరి 08 (రిపబ్లిక్ న్యూస్) :**నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కల్యాణ మండపం(ఆల్వాల సత్రం )లో ఆంధ్ర విద్యార్థి సంఘం ఎన్ టైమ్స్ ఆధ్వర్యంలో గురువారం లీవ్ డ్రగ్స్ – సేవ్ లైఫ్ అనే నినాదంతో మాదకద్రవ్యాల నివారణకు కొరకు విద్యార్థులతో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖాముఖీ నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ యువత, విద్యార్థులు చెడు మార్గంలో పయనిస్తే వారితో పాటు వారి కుటుంబ తీవ్రంగా నష్టపోతుందని, సమాజంలో గౌరవంగా నిలిచి జీవించేందుకు యువత పోటీపడాలని, డ్రగ్స్, మారకద్రవ్యా ల నివారణకు యువత నడుం బగించాలనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు. విద్యార్థులు, యువత చెడుకు దూరంగా ఉంటూ నవ సమాజం కోసం పనిచేయాలని, ఆదర్శ పౌరులుగా రాణిస్తారణి ఆశిస్తున్నాం అన్నారు. నందికొట్కూరు సి ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఈగల్ టీమ్ కూడా పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాల గురుంచి, అలాగే చట్టాల గురుంచి వివరించారు. ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు తురకా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా కళాశాలలో అనేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎన్ టైమ్స్ అధినేత షేక్ నిజామ్ మాట్లాడుతూ మా వంతుగా సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతో డ్రగ్స్ గురించి అవగాహనా చేసామన్నారు. ఈ కార్యక్రమాన్ని యాంకర్ గా సమన్వయంగా నడిపించడం జరిగింది. ఈ మంచి కార్యక్రమంను ఏర్పాటుకు కృషి చేసిన ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు నాగరాజును ఎంపీ శబరి అభినందించారు. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు రఘురామిరెడ్డి, కౌన్సిలర్ లాలు, టీడీపీ యూత్ నాయకులు ఎన్ ఎం జె అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com